


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 19 ఏప్రిల్ 2025 | 12 పేజీలు




# వేసవి సెలవుల్లో.. పిల్లలు జరభద్రం..

- ఆనందం మాటను పొంచి ఉన్న ప్రమాదం..
- ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన..
- ఏటా పదుల సంఖ్యల్లో గాలిలో కలుస్తున్న ప్రాణాలు..
- పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి..

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

వేసవి సెలవులు రాగానే పిల్లల్లో ఎక్కడలేని సంతోషం కనిపిస్తుంది. ఈ సమయంలో వారు కాలక్షేపం కోసం చేసే పనులు ఊహించని ప్రమాదాలకు దారితీస్తుంటాయి. విద్యార్థులకు పాఠశాల యాజమాన్యాలు సెలవులు ప్రకటిం చింది ఇక వారి అల్లరికి హద్దే ఉండదు. ఈ సమయంలో తల్లిదండ్రులు సంరక్షకులు మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. సెలవుల్లో కొందరు బంధువుల ఇళ్లకు వెళితే, మరికొందరు సమ్మర్ క్యాంపుల్లో చేరిపోతారు. ఇంకొందరు ఇంట్లోనే ఉండి సందడి చేస్తుంటారు. అయితే ఈ సమయంలో తెలిసి తెలియక చేసే సరదా పనులు ప్రమాదబారిన పడవేసే అవకాశం ఉంటుంది.

2లో



రైతులను వెంటాడుతున్న

# అకాల వర్షం..

2లో

- తడిసి ముద్ద అవుతున్న ధాన్యం
- నేల రాలిన మామిడి పంటలు

సూర్య, గంభీరావుపేట, ముస్తాబాద్









ప్రభుత్వం మొద్దు నిద్రవీడి

# రైతులను పట్టించుకోవాలి

- మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి రైతులను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం (మిగతా 2లో)



24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

2లో

# లక్ష రూపాయల నిధులు విడుదల

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి
- ప్రారంభించిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలి
- ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

సూర్య, రాజన్న సిరిసిల్ల.





# వేసవి సెలవుల్లో.. పిల్లలు జరభద్రం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వేసవి వచ్చిందంటే చాలు ఎక్కడో ఒకచోట "సరదాగా ఈతకు వెళ్లి నీట మునిగి మృతి" అనే ఘటనలు చూస్తూనే ఉంటాం. ఎండల్లో సేదతీరేందుకు, సరదా కోసం చెరువుల్లో, బావుల్లో,కుంటల్లో నీరు కనిపిస్తే పిల్లలు అందులోకి దిగుతుంటారు. దాన్ని లోతు తెలియక ప్రమాద బారిన పడుతుంటారు. రక్షించే క్రమంలో తోటి వారు ప్రమాదంలో పడతారు. అందుకే వేసవి సెలవుల్లో పిల్లల కదలికలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి..

**- చెరువుల్లో, బావుల్లో ఈతకు పంపించవద్దు..**

పట్టణ ప్రాంతంలో ఉంటున్న వారు వారి పిల్లలను వేసవి సెలవుల్లో ఊర్లలోకి పంపిస్తుంటారు. అక్కడ వారూ సరదా కోసం బావులు చెరువులు కుంటల్లోకి ఈతకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎండ వేడిని తట్టుకోలేక కొందరు పెద్దలు వెళుతుంటే వారి వెంట పిల్లలు కూడా వెళుతుంటారు. ప్రమాదవశాత్తు నీట మునిగినప్పుడు వారిని కాపాడే ప్రయత్నంలో ఈత వచ్చిన వారు కూడా మృతి చెందిన ఘటనలు చాలానే ఉన్నాయి. పిల్లలు ఎవరైనా ఈత నేర్చుకోవాలంటే నైపుణ్యం ఉన్న వారిని వెంట పంపించాలి. లేదా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ లలో శిక్షణ ఇప్పించాలి



**- సిపిఆర్ పై అవగాహన ఉండాలి..**

ఈతకు వెళ్లి నీట మునిగిన వారిని సురక్షితమైన ప్రదేశానికి తీసుకువచ్చి శ్వాస, పల్స్ లేకపోయినా సిపిఆర్ చేయాలి. చాతి భాగంలో ఒత్తిడి చేయాలి. నీరు ఎక్కువగా మింగితే పొట్టపై నెమ్మదిగా ఒత్తుతూ నీటిని కక్కించే ప్రయత్నం చేయాలి. నోటితో కృత్రిమ శ్వాస అందించాలి. అనంతరం వీలైనంత త్వరగా వైద్యుని వద్దకు తీసుకెళ్లాలి.

**- ఎండకు తీసుకోవలసిన జాగ్రత్తలు..**

వేసవిలో ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో పిల్లలు ఇంట్లోనే ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే అనారోగ్యం బారిన పడతారు. వాతావరణం వేడిగా ఉండడంతో పిల్లల శరీర ఉష్ణోగ్రత పెరగడం, శరీరంలోని నీరు త్వరగా ఆవిరవడం వలన వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఉదయం 11 తర్వాత పిల్లలను బయట తిరగనివ్వకూడదు. వారు ఆడుకోవడానికి ఉదయం, సాయంత్రం మాత్రమే అనుమతించాలి. పిల్లల ఆహార విషయంలో సైతం పలు జాగ్రత్తలు పాటించాలి.పండ్ల రసాలు, తేలికపాటి ఆహార పదార్థాలు ఇవ్వాలి. అలాగే ఎక్కువ నీటిని తాగేలా చూడండి. వీలైనంతవరకు ఎక్కువ సమయం వారితో గడిపేందుకు ప్రయత్నించండి.

**తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి..**

**- లక్ష్మణరావు. ఎస్ఐ పెద్దపల్లి.**



పిల్లలకు ఈత నేర్చుకోవడానికి ఆసక్తి ఉంటే ఎక్కడ సురక్షితమో వివరించి ఈత వచ్చిన వారి సమక్షంలో నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలి. పిల్లలు కలిసి సరదాగా వెళ్తామంటే నిలువరించాలి. ఎక్కడైనా పిల్లలు ఈత కోసం నీటి వనరుల దగ్గర కనిపిస్తే వారి కుటుంబ సభ్యులకు గానీ పోలీసులకు గాని తెలియజేయాలి. తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు బైకులను తీసుకెళ్లి ప్రమాద బారిన పడే అవకాశం ఉంది. వాహనాల తాళాలు పిల్లలకు అందుబాటులో ఉంచకుండా చూసుకోవాలి. పిల్లలు సరదా కోసం సెల్ఫోన్ వాడుతుంటే వారిని గమనిస్తూ ఉండాలి. సైబర్ క్రైమ్, బెట్టింగ్ యాప్స్ లలో మోసపోయే అవకాశం ఉంది. సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లలు చేసే పనులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలి.

# 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వం ప్రతి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మొత్తం 1023 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని అన్నారు. జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లలో 300 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించు కోవాలని, ప్రభుత్వం నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తుందని, హౌసింగ్ శాఖ అధికారులు నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వేగంగా నిర్మించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వం మొద్దు నిద్రవీడి రైతులను పట్టించుకోవాలి

**(మొదటి పేజి తరువాయి)**

కరీంనగర్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలో గల దుర్శేడు, ముగ్దుంపూర్, జూబ్లీ నగర్, నగునూరు, గ్రామాలలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్శెడ్, ముగ్ధంపూర్ గ్రామాలకు చెందిన రైతులు, వారి వరి ధాన్యాన్ని అధికారులు స్థానిక మిల్లులకు కేటాయించ కుండా దూరంగా ఉన్న ప్రాంతాల్లో కేటాయిం చారని, తద్వారా రవాణా భారం పెరుగుతుందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి, సమస్యను వివరించగా వారు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన గోనె బాలరాజు అనే రైతు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమృద్ధిగా నీళ్లు వచ్చాయని ఈ ప్రభుత్వంలో చుక్క సాగునీరు లేక పంట ఎండిపోయిందని కన్నీటి పర్యంతమయ్యారు. రైతును ఓదార్చిన ఎమ్మెల్యే గంగుల త్వరలోనే చలో నారాయణపూర్ పేరుతో పాదయాత్ర చేపట్టి ప్రభుత్వంపై పోరాటం చేసి కరీంనగర్ నియోజకవర్గానికి సాగునీటికి కొదవ లేకుండా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, దుర్శెడ్ ఫ్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ గోనె నరసయ్య, మాజీ సర్పంచులు జక్కం నరసయ్య, దబ్బట రమణారెడ్డి, ఉప్పుల శ్రీధర్, రుద్ర రాము, మాజీ ఎంపిటీసీలు భోగ తిరుపతి, లింగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్,నాయకులు పాషా, భద్రయ్య, సాయిళ్ళ మహేందర్, ఎంపీడీవో సంజీవరావు, ఎంఏఓ బి. సత్యం, ఏఈఓ లు స్వర్ణలత, జాఫర్ ఉల్లా ఖాన్, దుర్శెడ్ ఫ్యాక్స్ డైరెక్టర్లు కందుల రమేష్, దాడి లచ్చయ్య, కుంభం అంజలి, వేల్పుల రమేష్, మహేందర్, శంకరయ్య, నరసయ్య, పోచాలు, మరియు పలువురు బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ రాజకుమార్ ఆధ్వర్యంలో %నూ% గ్యాస్ గోదాం రామచంద్రాపూర్ కాలనీ కరీంనగర్ నందు, వివిధ రకాల ఫిల్లింగ్ స్టేషన్ నందు ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫైర్ సేఫ్టీ కీ సంబంధించిన కరపత్రాలను పంచడం, వాల్ పోస్టర్స్ అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అగ్నిమాపక సిబ్బంది, గ్యాస్ గోదాం సిబ్బంది ఫీలింగ్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# అకాల వర్షం.. రైతన్నకు నష్టం

**- మండలంలో వడగళ్ల వాన, ఈదురు గాలులు**

**- దెబ్బతిన్న వరి, నేల రాలిన మామిడి పంటలు**

**- ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న రైతులు**

**సూర్య, ముస్తాబాద్**



అకాల వర్షం ఎప్పట్లానే రైతులకు కడగండ్లు మిగిల్చింది. రైతన్నల చెమటతో నెలల తరబడి తడిచిన పొలంలో కురిసిన వడగల్లు కన్నీటి దారులను మిగిల్చాయి. శుక్రవారం కురిసిన వడగండ్ల వానకు మండల కేంద్రంలోని మద్దికుంట, మొరాయి పల్లె గ్రామాలలో పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లింది. మామిడి తోటల్లో కాయలు నేలరాలగా.. వరి పంటలు నేలకొరిగాయి.. పలుచోట్ల వారిపై దెబ్బతిని ధాన్యం నేలరాలి బురదలో కలిసిపోయింది.మండల కేంద్రంలోని మొట్టయిపల్లి నుండి మద్దికుంట శివారు మధ్య ప్రాంతాల్లో ఉన్న బత్తుల రాజ్యం వ్యవసాయ క్షేత్రంలోని రెండు ఎకరాల పొలం మరియు 120 మామిడి చెట్లకు గాను 60 చెట్లు వేర్లతో సహా మామిడి పండ్లు నేల పాలయ్యాయి,కౌలు రైతు గంతుల కొండయ్య 5 ఎకరాల వరి పంట, కౌలు రైతు బద్దిపడిగే రవి 5 ఎకరాల వరి పంట నేలకు రాలి నష్టం వాటిలింది.గుండం సత్యనారాయణ కోళ్ల ఫారం రేకుల షెడ్డు పూర్తిగా ద్వసం అయింది. ఎకరాల కొద్ది సాగు చేసి చేతికొచ్చిన పంట నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షానికి పంట పాడైనందున ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

# రైతులను వెంటాడుతున్న అకాల వర్షం..

**- తడిసి ముద్ద అవుతున్న ధాన్యం.**

**- కొత్తపల్లిలో నెల రాలిన వడ్లు**

**- రాజుపేట కొనుగోలు కేంద్రంలో కొట్టుకు పోయిన ధాన్యం**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి రాజుపేట తదితర గ్రామాల్లో శు క్రవారం మధ్యాహ్నం ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కురిసినా అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. కొత్తపల్లి లో నాగంపేట బాలయ్య ఇర్రి మహేష్ బంటు మహేష్ తుమ్మల శంకర్ ఇర్రి సంజీవం దేవేందర్ అనే రైతుల వరి ఈదురు గాలులకు వడ్లు నెల రాలాయి. రాజుపేట కొనుగోలు కేంద్రంలో వర్షానికి ధాన్యం కొట్టుకుపోయింది.వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనలు లేవు. పగలు ఎండ అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతం అవుతొంది. ఇలాంటి వాతావరణ పరిస్థితులలో వర్షం కురవదనే నమ్మకంతో రైతులు ఉన్నారు. ఆ నమ్మకంతో పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాలలో రోడ్లపై ఆరబోస్తున్నారు. ఒక్కసారిగా వర్షాలు కురుస్తుండడంతో ఆరా పోసిన ధాన్యం తడిసి ముద్దవుతొంది. రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబోయడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. ఈదురు గాలులకు నర్మాల ముచర్ల గ్రామాలలో చెట్లు విరిగి రోడ్డుపై పడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అకాల వర్షానికి నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

# ఆత్మహత్యాయత్నానికి యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన మడికొండ శ్రీనివాస్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య మడికొండ లత పిఎస్ కి వచ్చి తన భర్త మడికొండ శ్రీనివాస్ (49) 8 సంవత్సరముల క్రితం తన సొంత ట్రాక్టర్ నడుపుతూ ఉండగా యాక్సిడెంట్ అయ్యి ఎదుటి వ్యక్తి చనిపోయాడని, దానికి ఖర్చులకి తన భర్త ట్రాక్టర్, భూమి అమ్మాడని, ఇదే విషయం మనసులో పెట్టుకొని అప్పటి నుండి మానసికంగా కృంగిపోయి మద్యానికి బానిసై ఇలా రోజు మద్యం తాగడం వల్ల తన శరీరంలోని అవయవాలు క్షీణించాయని డాక్టర్ చెప్పగా ఆ విషయం మనసులో పెట్టుకొని ఈనెల 15న మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఫిర్యాది పనికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో గడ్డి మందు తాగి కనిపించగా వెంటనే జమ్మికుంట లోని విజయసాయి హాస్పిటల్ కు చికిత్స అందించామని తెలిపింది. అక్కడ రెండు రోజులు చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం 17వ తేదీన ఎంజీఎం కు తీసుకెళ్లగా అదే రోజు రాత్రి చనిపోయాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగ%శీ%టి రవి తెలిపారు.

## శృంగేరి పీఠం అనుమతితో ఆలయ అభివృద్ధికి చర్యలు

### - దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ -రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష

**సూర్య, వేములవాడ**



శృంగేరి పీఠం అనుమతులతో ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. గురువారం వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి రాజరాజేశ్వర స్వామి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పై సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.ఆలయ పునః నిర్మాణం సందర్భంగా చేపట్టనున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియ చేపట్టుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వాస్తు ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, కాళ భైరవ స్వామి, దక్షిణామూర్తి, వీరభద్ర స్వామి, ఆంజనేయ స్వామి, సూర్య భగవానుడు, జ్వాలా ముఖి వంటి 8 ఉప ఆలయాలపై తదుపరి పాటించాల్సిన మార్గం, శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవలు ఏకాంతంగా జరుగుతాయనీ, ఎటువంటి లోటు పాట్లు ఉండవని తెలుపుతూ అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులను ఈ నెల 27 వ తేదీన శృంగేరి పీఠం నుండి పొందాలని అన్నారు. ఉప ఆలయాలకు ఎక్కడ కూడా అభివృద్ధి పనులో భాగంగా మూల విగ్రహాలను కదపకుండా కాశి, జోగులాంబ దేవాలయ పరిధిలో ప్రతిపాదించిన మాదిరిగా ఎటువంటి దోషాలు లేకుండా మాత్రమే అభివృద్ధి అవుతుందని, శృంగేరి పీఠం నుండి అనుమతులు పొంది, వారు సూచించిన మార్గాలను మాత్రమే అనుసరిస్తూ అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదని స్పష్టం చేశారు.భీమేశ్వర దేవాలయంలో దర్శనం ఏర్పాటు చేస్తున్నందున అవసరమైన పనులు ప్రతిపాదన చేసి ప్రభుత్వ అనుమతి తీసుకుని షార్ట్ టెండర్లు చేపట్టి ఆ పనులు పూర్తి చేయాలని అన్నారు. స్వామి వారి అభిషేక జలాలను సంరక్షించేలా అభివృద్ధి ప్రణాళికలు ఉన్నాయని, నిత్య నివేదన దగ్గర అనుష్టాన మందిరం నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టాలని అన్నారు.ప్రస్తుతం 76 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూసేకరణ పెండింగ్ లేదని అన్నారు. ఆలయ నిర్మాణ పనుల మానిటరింగ్ కమిటీని జూన్ నెలలో ఏర్పాటు చేయాలని అన్నారు. ఫేస్ 1 లో రాజ గోపురాలతో ప్రాకార గోడ 40 కోట్ల ప్రతిపాదనలు 24 నాటికి అందించాలని అన్నారు. నిత్య నివేదన మండపం, కోటి లింగాల మండపం, నిత్య కళ్యాణం, అద్దాల మండపం పూర్తి స్థాయిలో, కోనేరు, అనివేటి మండపం, నాగిరెడ్డి మండపం, ప్రాకారాలు పునర్నిర్మాణం పనులు పూర్తి చేయాలని అన్నారు. వాటర్ సప్లై వర్క్స్ , పారిశుధ్యం సంబంధించిన పనులు ప్రత్యేకంగా చేపట్టాలని తెలిపారు. ఫేస్ 1, ఫేస్ 2 క్రింద చేపట్టే పనులను ప్రత్యేకంగా చీఫ్ ఇంజనీర్ కు సమర్పించాలని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 27 నాడు శృంగేరి పీఠం మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలు వారి ముందు ఉంచి, ఆమోదంతో మాత్రమే పనులు ప్రారంభం అవుతాయని, ఉప ఆలయాల రీ అలైన్మెంట్ వాస్తు ప్రకారం అభివృద్ధికి పాటించాల్సిన విధి విధానాల పై శృంగేరి పీఠం స్వామి వారిని అడగటం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నవంబర్ లో శంకు స్థాపన జరిగినందున ఆలయ అభివృద్ధి పనులు ప్రక్రియ త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. వేములవాడ ఆలయ నిర్మాణ పనుల పర్యవేక్షణకు జూన్ నెలలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు.భీమేశ్వర ఆలయంలో చేపట్టే పనులు బాగుండాలని, తాత్కాలిక అవసరాల కోసం కాకుండా ఆ ఆలయ శాశ్వతంగా బాగు పడేలా చూడాలని అన్నారు. కళ్యాణ కట్ట తరలింపు కోసం కూడా పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేశామని అన్నారు. 80 ఫీట్ రొడ్డు కోసం భూ సేకరణ అవార్డ్ సిద్దంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే ఆ భూ సేకరణ పూర్తవుతుందని అన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణకు భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు.శివార్చన వేదిక ను కూల్చి వేయకుండా ప్రస్తుత అభివృద్ధి ప్రణాళికలో దానిని కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ కు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో ధార్మిక సలహాదారులు గోవింద హరి, స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, రి, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బి సి ఎం ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


**సూర్య బోయినపల్లి.**




వేసవిలో ప్రజల దహర్తి తీర్చేందుకు కొదురుపాక బి సి ఎం ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం కొదురుపాక లో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొదురుపాక స్వగ్రామానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ వైరాగ్యం రాజలింగం రీటా బహదూర్ షా దంపతులు కొదురు పాకలో నాలుగు సంవత్సరాల నుండి వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు కొదురు పాక అడ్డా రోడ్డు వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కొదురు పాక ఎక్స్ రోడ్డు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భం గా పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదురుపాక యువత పాల్గొన్నారు.

## ఘనంగా గంగాభవాని పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గంగపుత్రుల సంఘం అధ్యక్షుడు ఇటుకల పోచయ్య ఆధ్వర్యంలో గంగభవాని పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో ఉదయం గంగాభవాని,పార్వతి పరమేశ్వరుల శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, భక్తులు, గ్రామస్తులు, భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగపుత్రులు కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా బిజెపి నాయకులు శీలం రాజు,వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,గంగపుత్రుల సంఘం సభ్యులు,గ్రామస్తులు, తదితరులుపాల్గొన్నారు.

## దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులు జైలుకు తరలింపు

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మొగిలి తెలిపారు. ఫిబ్రవరి నెలలో శుభోధయ సమైక్య సంఘం అధ్యక్షురాలు దేవిక అనే మహిళ ఐచర్ ట్రాక్టర్ తో పాటు కాజా కుట్టు మిషన్ చోరీకి గురైందని ఫిర్యాదు చేశారు.ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సీఐ సాంకేతిక పరిజ్ఞానంతో ముగ్గురు నిందితులు అయినటువంటి ముస్తాబాద్ కు చెందిన మహమ్మద్ షాదుల్లా, దావీరెడ్డి నరేందర్ రెడ్డి, సిద్దిపేటకు చెందిన మహమ్మద్ సమీర్ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఒక ఐచర్ ట్రాక్టర్ తో పాటు కాజా కుట్టు మిషన్ స్వాధీనం చేసుకు న్నారు. దొంగతనానికి ఉపయోగించిన ఒక ద్విచక్ర వాహనం, కారు, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించామని సీఐ మొగిలి తెలిపారు. వీరికి సహకరించిన రావూరుకుల గ్రామానికి చెందిన మల్లేశం పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ముస్తాబాద్ పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

## పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినపల్లి మండలం దుంద్రా పల్లి, కోరేం, మల్కాపూర్, తడగొ ండ, రత్నంపేట, దేశాయిపల్లి, మన్వాడ, మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించరు.ఈ కార్యక్రమంలో అధికారులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,రైతులు , మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళిలో తల్వార్ తో డ్యాన్స్,

## భయబ్రాంతులకు గురిచేస్తూ, పోలీస్ విధులకు ఆటంకపరిచిన వ్యక్తి రిమాండ్

### - తల్వార్,కత్తి, తార్ వాహనం సీజ్.

### - ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్.

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని జవారిపేట గ్రామంలో ఈనెల 16 న పెళ్ళి ఊరేగింపులో తల్వార్, కత్తి పట్టుకొని డ్యాన్స్ చేస్తూ భయబ్రాం తులకు గురి చేసిన గౌరవేణి శ్రీకాంత్ గౌడ్ ను అరెస్టు చేసి, రిమాండ్ తరలించినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన ప్రకారం ఈ నెల 16 న జవారిపేట గ్రామ ప్రాంతంలో విధులు నిర్వర్తించే సమయం లో అక్కడ ఒక పెళ్లిలోఅదే గ్రామానికి చెందిన గౌరవేణి శ్రీకాంత్ ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే విధంగా తల్వార్ పట్టుకొని డాన్సులు చేస్తుండగా విధుల్లో వున్న పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వద్దు వెళ్ళిపో అని చెప్పిన వినకుండానే డాన్స్ చేస్తుం డగా పట్టుకునే ప్రయత్నం లో శ్రీకాంత్ అక్కడి నుండి థార్ వెహికల్ లో పారిపోయాడు.కానిస్టేబుల్ శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, సమా చారం మేరకు తాళ్లపల్లి గ్రామ చౌరస్తా లో థార్ వెహికిల్ లో వస్తున్న గౌరవేణి శ్రీకాంత్ ను పట్టుకొని విచారించగా అతడు జేసీబీ ఆపరేటర్ గా పనిచేస్తూ జీవిస్తున్నాడని, అలా వచ్చిన డబ్బులు అవసరాలకు సరిపోక పోవడం తో ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుండి డబ్బు లు తీసుకొని నిర్ణయించుకొని అందజా ఆరు నెలల క్రితం గురుద్వారా వెళ్ళినపుడు అక్కడ తల్వార్, ఒక కత్తి కొనుక్కొని తీసుకొని తన వద్ద పెట్టు కొని ఎవరినైనా బెదిరించాల్సి వచ్చినప్పుడు ఆ ఆయుధాలు చూపించి డబ్బులు తీసుకుందమనుకున్నాడని విచారణ లో చెప్పినట్లు తెలిపారు.16 వ తేదీన జవారిపేట లో తన స్నేహితుని వివాహం ఉన్నందున కరీంనగర్ కు వెళ్లి చింతకుంట వద్ద మహీంద్రా వాహనం కిరాయి కి తీసుకొని పెళ్ళి లో హల్ చల్ చేస్తూ హంగామా లో భయబ్రాం తులకు గురిచేసి పారి పోగా శుక్రవారం తాళ్లపల్లి చౌరస్తా సమీపంలో శ్రీకాంత్ ను పట్టుకోగా వాహనం లో తనిఖీ చేయగా అతని వద్ద తల్వార్,ఒక కత్తిని, వాహనం ను స్వాదీనం చేసి సీజ్ చేసినట్లు, శ్రీకాంత్ పై గతంలో ఏడు కేసులు కూడా వున్నట్లు తెలిపారు.ఎవరైనా ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ఏవైన ఆయుధాలను ప్రదర్శించినట్లయితే చట్టరీత్యా చర్య తప్పవని హెచ్చరించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల
శనివారం 19 ఏప్రిల్ 2025



# ఉపాధి హామీ కూలీలకు 100 రోజులు పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత

**- బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ ప్రస్తావనే లేదు - త్వరలోనే ప్రభుత్వం ఆత్మీయ భరోసా అమలు చేస్తోంది**
**- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య సారంగాపూర్**

ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని దినాలు పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో అటవీ ప్రాంతంలో ఉపాధి పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ఉపాధి హామీ కూలీలను అటవీ ప్రాంతంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిరుపేదలను కూలీలను కాంగ్రెస్ యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు



చేశారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు వేసవిలో 30% భత్యం కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు సమస్యల నేపంతో కూలీలకు పని కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఉపాధి హామీ కూలీల సమస్యలపై జిల్లా కలెక్టర్ ను లేఖ రాయడంతో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ ను స్వయంగా కలిసి సమస్యను వివరిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని ప్రోత్సహించడానికి రుణమాఫీ పేరిట దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధులు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. నేటికీ 75 శాతం మంది రైతులు రుణమాఫీ పొంది నట్లు తెలిపారు. రుణ గ్రహీతల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా రైతుల వివరాలు ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని గాంధీభవన్ లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ అధిష్ఠానానికి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ ప్రస్తావని లేదని అన్నారు. అలాగే 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో బిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ ప్రస్తావన ప్రస్తావించలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే ఆత్మీయ భరోసా అమలు చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి,నాయకులు కొక్కు గంగారాం పాల్గొన్నారు.

## బల్వంతపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య మల్యాల**




కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామంలో మున్నూరు కాపు కులస్తులకు ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లా డుతూ మున్నూరు కాపు కులస్తులతో పాటు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుజిత్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పెంట సుధాకర్, ఉపాధ్యక్షులు మల్లేశం రాజేందర్, హరీష్, మల్లేశం, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం

**- గాలికి లేచిపోయిన ఇంటి పై కప్పులు, కూలిన ప్రహరీ గోడ**

**సూర్య మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం తో పాటు పలు గ్రామాలలో ఈదురు గాలులు భీబత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అకస్మాత్తుగా భారీ గాలులు వీయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి. దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈదురు గాలులు, వర్షానికి మెట్‌పల్లి జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఉన్న బారి వృక్షం కొమ్మ విరిగి ఓ గది పై పడడంతో గది ధ్వంసం అయ్యింది.ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలు చోట్ల ఇంటి పై కప్పులు లేచిపోగా, దుబ్బవాడలో నిర్మాణంలో ఉన్న భవనం ప్రహరీ గోడ కూలి పలువురికి గాయాలు అయ్యాయి, లక్ష్మీ థియేటర్ వద్ద విద్యుత్ స్తంభం నేలకొరిగి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. స్పందించిన విద్యుత్ అధికారులు మరమత్తులు చేపట్టారు.మున్సిపల్ సిబ్బంది రోడ్ల పైన పడిపోయిన చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

## బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నేత సామల్లమల్లేశంకు ఘన నివాళులు

**సూర్య-కోరుట్ల**



ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సామల మల్లేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా కోరుట్లలోని సి ప్రభాకర్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్మిక వర్గానికి వారి హక్కుల కోసం సమస్యల సాధన కోసం తన జీవితాంత కాలం ఉద్యమించాడని ఆయన లేని లోటు బీడీ కార్మిక సంఘానికి కార్మిక వర్గానికి ఉమ్మడి జిల్లా కరీంనగర్ మరియు ఏఐటీయూసీ రాష్ట్ర లోనే నేతను కోల్పోయి వారు లేని లోటు ఇంకా కొట్టొచ్చినట్టు కనబడుతుందని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యుడు చెన్న విశ్వనాథం తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ రాధ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి సమీర్, పట్టణ నేతలు వేముల రమేష్, గుండేటి పోశెట్టి,కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును రద్దు ధర్నా విజయవంతం చేయాలి

**సూర్య మెట్‌పల్లి**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని మెట్ పల్లి మర్కజీ ఇంతెజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్నం రెండు గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు, అనుబంధ సంఘ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు. ఈ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వచ్చిందన్నారు. పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నదే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అమలు చేసిందని, మోదీ ప్రభుత్వం ముస్లింలను అణగదొొక్కేందుకు ఈ చట్టాలను సవరణలు చేయాలని చూస్తున్నదని, దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్, షేక్ షాహిద్ హుస్సేన్, సయ్యద్ సిరాజుద్దీన్, మహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం

**సూర్య మల్లాపూర్**



రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గొర్రెపల్లి, వేంపల్లి, వెంకట్రావుపేట్, రేగుంట గ్రామాల్లో పీసీసీ కొఆర్డినేటర్ సత్యం గౌడ్ తో కలిసి శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాం గం విధివిధానాలకు కట్టుబడి ఉందన్నారు. అనంతరం ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్య దర్శి రాజోజి సదానందచారి, కోటగిరి ఆనంద్ గౌడ్, నాగరాజు, నల్ల రాజన్న, బండారి రమేష్, పోతు శేఖర్, గంగారెడ్డి, కృష్ణారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సూతిపెల్లి రాజం, సంజీవ్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పల్లె నిద్ర

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ పిలుపుమేరకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావుల ఆదేశం మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో సంఖ్యం నాగులపేట గ్రామాలలో పల్లెనిద్ర, నిర్వహించారు కోరుట్ల మండలంలోని సంగెమ్ గ్రామంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్ రాష్ట్ర కోశాధికారి గద్దె నరహరి, ఆధ్వర్యంలో గురువారం దళితవాడలో భోజనం చేసిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా అధ్యక్షులు నాయిని సురేష్, తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పటేల్, సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు పరిషతుకారం గ్రామ శాఖ సేవ దళ్ అధ్యక్షులు అఖిల్, సీనియర్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం గ్రామాలలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాయికల్ సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని రామాజీపేట్,మూటపెల్లి,కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యమును దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి,ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతి మోహన్



రెడ్డి,డైరెక్టర్లు బోడ భూమా రాజం, గుండ నరేష్, రామాజీపేట్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మోహన్,వాసరి రవి,ఉప సర్పంచ్ హరీష్ రావు,మాజీ ఎంపీ టీసీ ఆకుల మహేష్,మూటపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి, కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ రాజేశం,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ రాజశేఖర్, వడ్డెర కాలనీ మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల నర్సయ్య, ఇంచార్జ్ సీఈఓ జగదీశ్,సెంటర్ ఇంచార్జి సురేష్,మహేష్,సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

## - ప్రతిపక్షానికి ప్రజలే బుద్ధి చెప్తారు - ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్
## - వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం - వడ్లు కొనుగోలు కేంద్ర ప్రారంభం

**సూర్య పెగడపల్లి**

రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోవు కాలంలో ప్రతిపక్షానికే ప్రజలు బుద్ధి చెప్తారని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి శుక్రవారం విప్ లక్ష్మణ్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరిసత్యనారాయణ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సుర కంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లగా శ్రీరామ్ అంజయ్య,ఆడుప తిరుపతి, లక్ష్మీరాజం, చాట్ల భాస్కర్, లావణ్య, అజ్మీర్ అంజన్న, మన్నె గంగారం, బాలుసాని శ్రీనివాస్, మహేష్, చెట్ల కిషన్, మేకల మల్లయ్య, శ్రీకాంత్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, 97 సీఎం రిలీఫ్



ఫండ్ చెక్కులు పంపించేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వెనుకడుగు వేసేది లేదని, పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. వడ్లు కొనుగోలు రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా,తాలు తప్ప పేరిట ఎటువంటి కటింగ్ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వంలో పాలకులు రైతులను పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పూర్తిగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వడ్ల కొనుగోళ్ళు చేస్తుందని, ఎవరికైనా 2 లక్షల రూపాయలు రుణ మాఫీ కాలేదో, అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని, అర్హులైన పేదవారికె ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. అనంతరం నందగిరి రాజారాం పల్లిలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ నాయక్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపిఎం సమత, సింగిల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటసిలు గజ్జల స్వామి, కాసుగంటి రాజేందర్ రావు, తాటిపర్తి శోభా రాణి, మోహన్ రెడ్డి, నాయకులు ఓరుగల శ్రీనివాస్, తాటిపర్తి విజయలక్ష్మి, పూసాల శోభ తిరుపతి, సంది మల్లారెడ్డి, కడారి సుప్రియ తిరుపతి, అమీర్ శెట్టి మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి గొడుగుల పంపిణీ

**సూర్య జగిత్యాల**



ఏప్రిల్ 24 శ్రీ సత్యసాయి బాబా ఆరాధనా మహోత్సవము పురస్కరించుకొని శుక్రవారం వీధులలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఎండ, వర్షం నుండి రక్షణగా ఉపయోగపడేలా పెద్ద, చిన్న గొడుగుల పంపిణీ చేశారు. సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో ఇట్టి గొడుగుల పంపిణీ సేవతో పాటు , అలాగే వివిధ దీనజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా2 నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు ఉచితంగా మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని, చెప్పులు, తల టోపీలు, బట్టర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి సేవలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, తాటిపర్తి దశరథ రెడ్డి, గుండ రాజశేఖర్, పిప్పరి రాజేందర్, గణపతి నరేందర్ రాజు, మహంకాళి మహేష్, మహిళా సభ్యులు బట్టు శ్రీలత, తాటిపర్తి స్వప్న, గుండ అర్చన, జక్కం సరిత, సామ రజిత, పూటూరి నాగరాణి, బట్టు సాధన, మార విజయలక్ష్మి, బట్టు దీప, బట్టు ఆనంద వర్ధిని పాల్గొనడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారంనాడు క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లా లోని దాదాపు అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్‌లో గల సీఎస్ఐ వెస్లీ చర్చిలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి ఏసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం వెస్లీ చర్చ్ ఫాస్ట్రేట్ చైర్మన్ రేవా,జీవరత్నం ప్రత్యేక గుడ్ ఫ్రైడే దైవ సందేశంను అందించగా,ఉమెన్స్ ఫెలోషిప్ సభ్యులు ప్రత్యేక గుడ్ ఫ్రైడే గీతాలను ఆలపించారు. వేడుకల్లో ఆలయ కమిటీ, వెస్లీ చర్చ్ యూత్ సభ్యులు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అటు జగిత్యాల పట్టణంలోని వివిధ క్రైస్తవ సంఘాల చర్చిల్లోనూ గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. హెబ్రోన్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో నిజామా బాద్‌కు చెందిన స్పీకర్ డాక్టర్ సందీప్ భార్గవ్, స్థానిక సేవకుడు అబ్రహం తో పాటు కమిటి సభ్యులు మోహన్ రావు, రవి సామెల్, సంజీవ్, విక్రం తదితరులు పాల్గొన్నారు. ధరూర్ చర్చిలో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొని గుడ్ ఫ్రైడే ప్రార్థనలు చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి


**సూర్య సారంగపూర్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలని సారంగాపూర్ మండల ఏపిఎం రాజయ్య రైతులకు సూచించారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి, అర్పపెల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వరుస క్రమం పాటించి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు ఎలేటి నరసింహారెడ్డి, సారంగాపూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, సెంటర్ నిర్వాహకులు గోపు మణెమ్మ, సీసీ సురేష్ మహిళా సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కుస్థాపూర్, రత్నపూర్ గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం దేవరాజ్, వివొఎలు శివకుమార్, స్వప్న, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జానపద గాయకునికి ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**



ప్రముఖ జానపద గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోనుగొటి శ్రీనివాస రావును రాజారాం పల్లిలో మర్యాద పూర్వకంగా కలవగా పి ఎస్ ఆర్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిట్టపల్లి రచనలను, పాట విశిష్టత ను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గాజుల రవికుమార్, నాయకులు రావు సుగ్రీవ రావు, నూనె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి, జక్కుల రవి, సంగ రమేష్, ఎలుక రాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తుంగూరు, చెర్లపెల్లి సంఘం అధ్యక్షులు ముప్పాల రామచంద్ర రావు శుక్రవారం ప్రారంభించినారు. ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాందాటి సాగర్, చెరుపురి సుభాష్, చిగురు రాములు, వంగపల్లి కృష్ణారావు, పూడూరు పోషన్న, సర్దా లక్ష్మి రాజు, నాయకులు గుడిసె జితేందర్, హరినాయక్, గంగాధర్ రైతులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో
## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**




కోరుట్ల పట్టణంలోని చిన్నతోట వాడ (8వ వార్డు)లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు,జువ్వాడి కృష్ణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,వార్డు సభ్యులకు,యూత్ సభ్యులకు అందరికీ పేరు పేరున 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయిండ్ల గణేష్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుప్పాల ప్రభాకర్,ఎంబేరి నాగభూషణం, ఎంబేరి సత్యనారాయణ,యాటం అరుణ్, వాసం అజయ్, చిట్యాల లక్ష్మీనారాయణ, శ్రీరాముల అమరేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విఠల్ శెట్టి మృతి తీరని లోటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణములోని తహసీల్ చౌరస్తా వద్ద గత 40 సంవత్సరాలుగా గణేష్ భవన్ ఉడిపి హొటల్ ను నిర్విరామంగా ప్రజల మన్ననలతో నిర్వహిస్తున్న హొటల్ అధినేత విఠల్ శెట్టి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.ఆయన మరణం తీరని లోటని జగిత్యాల పట్టణ వాసులు, శెట్టి సన్నిహితులు పేర్కొన్నారు. అతని మృతి పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఉపాధ్యాయ సంఘ నాయకుడు అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, న్యాయవాది బుసారపు శ్రీనివాసు గౌడ్, ఎలుగందుల శేఖర్, గాజుల నగేష్, వాసాల వెంకటేశ్వర్లు, గంగిపెల్లి శేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు విశ్వకర్మల సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా విశ్వకర్మలు శుక్రవారం జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. 2004లో విశ్వకర్మలు కుటీర పరిశ్రమలకు గుర్తించి విద్యుత్ సబ్సిడీ 4 వ కెటగిరి వర్తింపజేయడం జరిగింది. అందుకుగాను 5 హెచ్పి విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఆధునిక యంత్రాలు పెరిగే సరికి మళ్ళీ 2013లో 5 హెచ్పి నుండి 10 హెచ్పి వరకు పరిమిత యూనిట్ల వరకు 4 రూపాయలకే సవరించడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొత్త కొత్త పరికరాలు రావడంతో మళ్లీ 10 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు సవరించి యూనిటుకు 4 రూపాయల చొప్పున కొనసాగించారు. కావున విశ్వకర్మలను గుర్తించి 25 హెచ్పిల వరకు సబ్సిడీ ఇచ్చినందుకు గాను ఎమ్మెల్యేని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ సభ్యులు అందరూ కలిసి సన్మానించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రికి విశ్వకర్మియా కార్పొరేషన్ ఏర్పాటు చేసి పరిశ్రమల శాఖను అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్, ఉపాధ్యక్షులు గాజోజు సంతోష్ కుమార్, పొన్నగంటి రంజిత్, సహ కార్యదర్శి శివనూరు రాకేష్, యూత్ కన్వీనర్ కోరుగంటి సాయికృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ 7,8,9,వ వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విచ్చేశారు .ఈసందర్భంగా నాయకులు కార్యకర్తలతో గంగాధర్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని మాకు సర్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కుల మత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కు లు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వార్డు వార్డులలో ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జిలు ముత్యాల గంగాధర్, అయిండ్ల గణేష్, ఎడ్లరమేష్ ,ఈరబత్తిని దశరథం, అన్నం అనిల్ ,ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్ , జిందమ్ లక్ష్మీనారాయణ, బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూంరెడ్డి, రాజోజి భూమయ్య , మ్యాకల నర్సయ్య సోగ్రాభి , నాజుముద్దీన్ , ఎంబేరి సత్యనారాయణ ,చిటిమెల్లి రంజిత్ గుప్తా ,శ్రీరాముల అమర్ ,ఏ ఆర్ అక్బర్ ,మచ్చ కవిత చిట్యాల లక్ష్మీనారాయణ, ఎతిరాజం నర్సయ్య , కట్కమ్ దివాకర్, వాసం అజయ్, యటం అరుణ్, చిలువేరి విజయ్, తెడ్డు విజయ్, తునికి సాయి, రాచకొండ నవీన్, గోపి జీకురి కిషోర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు వార్డులలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## యువత వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ సేవాభావం అలవర్చుకోవాలి

**–ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**



యువత వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ,సేవాభావం అలవర్చుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో,జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,హోమ్ ఎయిడ్ హెల్త్,టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ,యువకులతో ఎంఎల్ఏ ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ, యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో పయనించి, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు.శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా,ఎంఎల్ఏ వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు.ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,నాయకులు కోల శ్రీనివాస్,డాక్టర్ మహేందర్ బాబు,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి,వనిత,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వెలమ కులస్తులకు ఆర్థిక సాయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద పద్మనాయక సభ్యునికి వెలమ కుల సంఘ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల మృతి చెందిన గండ్ర వంశీధర్ రావు పిల్లల సహాయార్థం పద్మనాయక సంఘం ఆధ్వర్యంలో సేకరించిన డబ్బులు 4 లక్షల ఫిక్స్ డ్ బాండ్ రూపంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చే వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. వీటితోపాటు ఎమ్మెల్యే సంజయ్ 25000, డాక్టర్ వేణు బాబు 25000, ఓరుగంటి రమణారావు 10,000, అల్లిపూర్ పద్మనాయక సంఘం నుండి 34000 నాచుపల్లి పద్మనాయక సంఘం నుండి 31,000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పద్మనాయక సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి అండగా సంఘం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు సురిగినేని కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మనేని ప్రశాంత రావు, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రావు, అజయ్ రావు,అనిల్ రావు, మెన్నేని సురేందర్ రావు, పునుగోటి సురేందర్ రావు,రాంప్రసాద్, మహిళ కార్యవర్గ సభ్యులు సరళ, హరిప్రియ సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు, ఓరుగంటి రమణారావు, కొలుగూరి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ప్రహరీ గోడ
## పలువురికి గాయాలు, ధ్వంసమైన సామగ్రి

### తప్పిన ప్రాణాపాయం ఆ భవనం వివాదస్పదమే

**సూర్య మెట్‌పల్లి:-**



శుక్రవారం సాయంత్రం పట్టణంలో ఒక్కసారిగా గాలివాన భీభత్సం సృష్టించింది.దీంతో పట్టణంలోని దుబ్బవాడలో ఓ వ్యక్తి నిర్మాణం చేపట్టిన భవనం శివారు అంతస్తు లో గత 20 రోజుల క్రితం నిర్మిం చిన ప్రహరీ గోడ ఒక్కసారిగా కూలి పక్కన ఉన్న ఇంటి పై పడ డంతో ఇంటి ఆవరణలో ఉన్న నీటి ట్యాంక్ తో పాటు, సామగ్రి ధ్వంసం అయ్యాయి. ఇంట్లోని ఓ వృద్ధురాలి తలకు బలమైన గాయం కాగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి.



**మొదటి నుండి ఆ భవనం వివాదస్పదమే..**

ఇదిలా ఉండగా ఆ నిర్మాణంలో ఉన్న భవనం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదని ఆ భవనం పై చర్యలు తీసుకోవాలని 2023 సంవత్సరంలో చుట్టుప్రక్కల గృహాల ప్రజలు పిర్యాదు చేయగా అప్పటి కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఇంటి నిర్మాణ పనులు నిలిపివేశారు. ఆ భవన యజమాని ఏకంగా కమిషనర్ లక్ష రూపాయల లంచం అడుగుతున్నాడని ఆరోపణలు చేసి యూట్యూబ్ లో పెట్టడంతో అది కాస్త వైరల్ గా మారి అప్పటి కలెక్టర్ విచారణ జరిపి ఇంటిని సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఇన్ఫోర్స్మెంట్ సభ్యులు ఇంటిని సీజ్ చేశారు. తరవాత ఆ యజమాని కోర్టును ఆశ్రయించడంతో కోర్టు మున్సిపల్ అధికారులు ఇంటిని పరిశీ లించి నిబంధనల ప్రకారం నిర్మాణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది.కానీ మున్సిపల్ అధికారులు భవనాన్ని పరిశీలించకుండానే పనులు ప్రారంభించుకోవాలని చెప్పినట్లు సమాచారం.అయితే ఇప్పుడు నెల రోజుల క్రితం నిర్మించిన ప్రహరీ చిన్న గాలివానకు కూలడంతో మళ్ళీ వివాదంలోకి వచ్చింది. మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలని కాలని వాసులు అంటున్నారు



## నిరుపేద చిన్నారులకు వెలమ సంక్షేమ సంఘం ఆర్థిక భరోసా

**-నాలుగు లక్షల రూపాయల బాండ్లను అందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద పద్మనాయక సభ్యుని కుటుంబానికి వెలమ కుల సంఘ సభ్యులు ఆర్థిక భరోసాను కల్పించారు. జగిత్యాల పద్మనాయక హాల్ లో ఇటీవల మృతి చెందిన గండ్ర వంశీధర్ రావు పిల్లల సహాయార్థం పద్మనాయక సంఘం ఆధ్వర్యంలో సేకరించిన నాలుగు లక్షల రూపాయలను ఫిక్స్ డ్ బాండ్ రూపంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీటితోపాటు ఎమ్మెల్యే సంజయ్ 25000, డాక్టర్ వేణు బాబు 25000, ఓరుగంటి రమణారావు 10,000, అల్లిపూర్ పద్మనాయక సంఘం నుండి 34000 నాచుపల్లి పద్మనాయక సంఘం నుండి 31,000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పద్మనాయక సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి అండగా సంఘం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులుఅయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు సురిగినేని కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మనేని ప్రశాంత రావు, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రావు, అజయ్ రావు,అనిల్ రావు, మెన్నేని సురేందర్ రావు, పునుగోటి సురేందర్ రావు,రాంప్రసాద్, మహిళ కార్యవర్గ సభ్యులు సరళ, హరిప్రియ, సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు, ఓరుగంటి రమణారావు, కొలుగూరి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జయ్యారంలో భోజనం చేసిన ఎమ్మెల్యే.

**సూర్య పాలకుర్తి.**



మండలంలోని జయ్యారం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదా రుని ఇంట్లో రామగుండం శాసన సభ్యులు మక్కాన్సింగ్ శుక్రవారం భోజనం చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. గత ప్రభుత్వ కాలములో ఇచ్చిన దొడ్డు బియ్యం కూడా నాణ్యత లేనివి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఇప్పుడు అందరూ తృప్తిగా ఉన్నారని అన్నారు.

### పండగకి. కోరుట్ల ఎమ్మెల్యే స్ఫూర్తితో
## ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలు పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**




బీఆర్ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను గ్రామంలోని ఇంటింటికి తాజా మాజీ సర్పంచ్ అధ్యయ అంజయ్య గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని గ్రామ గ్రామాన బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ ఇచ్చిన పిలుపుమేరకు తన బాటలో గ్రామ గ్రామాన కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఆహ్వాన కరపత్రాల పంపిణీతో పత్రికలు అందజేస్తున్నామని, కోరుట్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్. వన తడుపుల. అంజయ్య తెలియజేశారు అన్ని కుల సంఘాలకు మహిళా సోదరిమణులకు. స్వయంగా వారి ఇంటికి వెళ్లే కార్డులను అందజేస్తూ భారీ ఎత్తున సభకి తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని. అన్నారు తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న. మాజీ ఉపసర్పంచ్ సంకె రాకేష్. సిహెచ్ జగన్మోహన్రావు. కోరుట్ల దశరథం పవన్. క్యాతం రమేష్ కటకం. అశోక్. నరసయ్య. రాజారావు శ్రీకర్ రవి మధు. బుయ మధు గంగు చిన్న గంగు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు మాజీ సర్పంచ్.

# విజయవంతంగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతం అయ్యిందని ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.భగతనగర్ భగత్ సింగ్ కూడలి నుండి ప్రారంభమైన పాదయాత్ర డివిజన్ల మీదుగా వరకు కొనసాగింది.అందరితో ప్రతిజ్ఞ చేపించిన అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేడ్కర్,రాజ్యాంగం మూడు చేతిలో పట్టుకొని ప్రతి రోజు అన్ని ప్రాంతాలలో పాదయాత్ర చేశామని సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వీరి యొక్క గొప్పతనం,ప్రాధాన్యత గురించి తెలుసుకుంటూనే ఉండాలని భావితరాలకు వీరిపై ఎప్పటికప్పుడు అవగాహన



కల్పిస్తూ వీరి యొక్క ప్రాధాన్యత తగ్గించాలని రాజ్యాంగం మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.గత పదిహేను రోజులుగా కరీంనగర్‌లోని అన్ని ప్రాంతాల నాయకుల,కార్యకర్తల మరియు ప్రజల సహకారంతో ఈ పాదయాత్ర విజయవంతంగా సాగిందని ఈ పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నియోజక వర్గ స్థాయి పాదయాత్ర ముగింపు విజయవంత సభ జరుగుతుందని ఆతర్వాత అన్ని నియోజకవర్గాల వారితో కరీంనగర్ జిల్లాసభ చివరగా హైదరాబాదులో అన్ని జిల్లాల వారితో విజయవంత రాష్ట్ర సభ జరుగుతుందని తెలిపారు.ఈ పాదయాత్రలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,దన్న సింగ్,గడ్డం విలాస్ రెడ్డి,ఆకుల నర్సయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్,sc సెల్ అధ్యక్షులు కరివి అరుణ్ కుమార్, st సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి,నెల్లి నర్సయ్య, రమణా రెడ్డి, ములుగు ప్రకాష్,నయీమ్, అబ్దుల్ రహమాన్,లయాక్,పోరండ్ల రమేష్ వర ప్రసాద్,నాగుల సతీష్,వంగల విద్యాసాగర్,రాజా గౌడ్,రవి కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

## - ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని మానకొండూర్ శాసనభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ లో మానకొండూరు సొసైటీ ఆధ్వర్యంలో రంగపేట, పచ్చునూరు, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుంచి తాలు,తేమ,తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండవన్నారు.ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అథోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని ఆయన చెప్పారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నదన్నారు. ఏకకాలంలో రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజేశ్వరి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, ఏపీఎంలు సంతోష్,నిరంజన్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కొండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, కనకం అశోక్, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మీసా సత్యనారాయణ,సీసీలు జ్యోతి,మురళి, సులోచన, కనకయ్య,శ్రీనివాస్, గ్రామాఖ్య సంఘాల అధ్యక్షులు, వి.ఓ.ఎ.లు సంఘ మహిళలు, సింగిల్ విండో డైరెక్టర్లు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం.. రైతులపాలిట శాపం

## - ముంచుకొస్తున్న కారు మబ్బులు - రైతుల గుండెల్లో గుబులు - అన్నదాతకు తీరని కష్టాలు

**సూర్య, గంగాధర**

యాసంగి పంట లాభదాయకమని భావించి పంటలు వేస్తే.. అడగడుగుల కష్టాలను,నష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి..వివిధ రకాల తెగుళ్ళ నివారించడానికి అధిక పెట్టుబ డులు పెట్టి నష్టాలు చవిచూస్తూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లో అమ్ము కుందామంటే అడుగడుగున కష్టాలను ఎదురవుతున్నాయి. వరి కోతల మొదలై 20 రోజులు అవుతుంది. సమీప మార్కెట్ యార్డుల ధాన్యాన్ని కుప్పలుగా పోస్తున్నారు. ఈ క్రమంలోనే ధాన్యాన్ని తేమశాతం తగ్గించడం కోసం ఆరబెట్టడంలో నిమగ్నమై ఉండడం అదే క్రమంలో వరుణుని ఆగ్రహానికి గురి కావడం తప్పదేమోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరికొన్ని చోట్ల వర్షం పడి దాన్యం తడిచే పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రారంభిస్తున్న తరుణంలో జాప్యం, అదేవిధంగా తూకం వేయడంలో జాప్యం చేయడంతో ధాన్యం మొత్తము తడిససే పరిస్థితి నెలకొన్న ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరో వైపు పంట కోతకు వచ్చే దశలో వర్షాలు పడితే మొదటికే మోసం వచ్చే పరిస్థితి నెలకొంటున్నాయి. రైతులను రెండు విధాలుగా ఆలోచిస్తే పంట కోయడంలో ఆలస్యం చేస్తే నష్టం, పంట కోసిన దాన్యం మార్కెట్లో పోసి అమ్ముకోకపోవడం మరో నష్టానికి తావిస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేసవికాలం కావడంతో వరి కోతకు రావడం, అలాగే మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలు, తెప్పలుగా పేరుకుపోవడం దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కు మంటూ రైతులు తల పట్టుకుంటున్నారు. మార్కెట్ యార్డులోనికి వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేస్తే రైతులకు కాస్త ఉపశమనం కలిగిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మార్కెట్ యార్డులో ధాన్యం పేరుకుపోకుండా చూసి వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# స్వచ్ఛ ఎగ్జిబిషన్ కు ఏర్పాట్లు పూర్తి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్‌లో శనివారం హుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగే స్వచ్ఛ హుజురాబాద్ ఎగ్జిబిషన్‌కు శుక్రవారం ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వచ్ఛ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి హుజురాబాద్ పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు సుమారు వంద మందికి పైగా పాల్గొననున్నారు. వారు పర్యావరణం, ప్లాస్టిక్ రహిత వస్తువుల ఉపయోగం పై తయారు చేసిన ఎగ్జిబిట్లను ప్రదర్శించనున్నారు.



ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ రమేష్ బాబు, డిఈఓ జనార్ధన్ రావు, సిడిఎంఏ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొననున్నారని మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, వీణవంక**

మూడవ శనివారం వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9.30 గంటల నుండి 11 వరకు వీణవంక, నర్సింగాపూర్, లక్ష్మక్క పల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి శ్రీరాముల పేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని కోరారు.

## నూతన గ్రామ శాఖ ఎన్నిక

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం మండలం కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కూన మల్లయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి కాంతాల అంజి రెడ్డి హాజరు అయ్యారు. సిపిఐ గ్రామశాఖను ఎన్నుకోవడం జరిగింది.గ్రామ కార్యదర్శిగా బోయిని మల్లయ్య, సహాయ కార్యదర్శిలుగా బొమ్మకంటి అంజనేయులు, కూన మల్లయ్య,కోషాధికారిగా పబ్బతి సాగర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి సాధనందం న్యత కొమురయ్య జాలి గోపయ్య ఎన్నుకోవడం జరిగింది. పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎర్ర జెండాను ఎగురు వేయాలని పిలుపు నీచ్చారు.అనేక పోరాటలు చేసిన ఘనత ఎర్ర జెండా అని అన్నారు. రాబోయే కాలంలో పోరాటలకు సిద్ధంగా ఉండాలని అని అన్నారు. ఏ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం,కార్యకర్తలు కల్లెం రవి,గూడూరి రాజయ్య,కడమంచి వెంకటేశం,బొమ్మకంటి మల్లేశం,బొమ్మకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్‌లను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సిటిజన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, బిసి నాయకులు ఆలేటి రవీందర్, ఉప్పు శ్రీనివాస్, ఆకుల సదానందం, సొల్లు బాబు, తులసి లక్ష్మణమూర్తి, కరుణాకర్, అశోక్, మధు, పసుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**1సూర్య,చొప్పదండి**



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుండగా శుక్రవారం అగ్నిమాపక అధికారి పి.పవన్ ఆధ్వర్యంలో సిబ్బంది చొప్పదండి పట్టణంలోని పెట్రోల్ బంకులు, యువకులకు, రైస్ ఇండస్ట్రీ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు, అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్ ఎఫ్ ఎం.కిసాన్, డి.సాగర్, టీ. సందీప్, కె.సతీష్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో బోర్నపల్లి వాసి మృతి

**సూర్య, హుజురాబాద్**



హైదరాబాద్ నగరంలో మణికొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి కి చెందిన కుతాడి జీవన్ (23) అనే యువకుడు మృతి చెందాడు. జీవన్ హైదరాబాద్‌లో స్విగ్గి డెలివరీ బాయ్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం మణికొండ వద్ద కారు ఢీకొన్న అనంతరం లారీ కింద పడడంతో అతడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.జీవన్ మృతితో బోర్నపల్లిలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

## - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, నల్లగొండ, మక్తపల్లి,బాలయ్యపల్లి,పర్లపల్లి, మొగిలిపాలెం, నర్సింగాపూర్, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే



రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, నోముల అనిల్,ఎలుక రాజు, గోదారి తిరుపతి, పొన్నాల చిరంజీవి, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్, చిట్టి బాబు, కె.సంపత్, జొన్నవగడ్డ లింగయ్య, చిరుతల శ్రీధర్, గట్టు మల్లేశం, దుబ్బాల నర్సయ్య, తూముల శ్రీనివాస్, ఎస్,తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అల్లెపు కృష్ణ అరెస్ట్

## - 3.5 తులాల బంగారం స్వాధీనం

**సూర్య జమ్మికుంట**

విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి అటెన్షన్ డైవర్షన్ కేసుల గురించి వివరించారు ఈ నెల 15 న అల్లెపురెడ్డి కమలమ్మ భర్త కొమురెడ్డి కలిసి జమ్మికుంటలోని వరుణ్ సాయి ఆసుపత్రికి వెళ్ళినారు. ఆసుపత్రిలో డాక్టర్ లేనందున తను, తన భర్త ఇద్దరు కలిసి ఇంట్లో సామాన్లు తీసుకుందాం అని కొండూరి. కాంప్లెక్స్ దగ్గరికి వెళ్ళి అక్కడ మెట్ల మీద కూర్చున్నారు. వీరు కూర్చున్న వద్దకు అల్లెపు కృష్ణ వచ్చి అమ్మ నేను కనపర్తి కార్యదర్శిని మీ ఇద్దరికి 4000 /- పెన్షన్ పెట్టిస్తా, మీ ఇద్దరివి ఆధార్కార్డ్స్ జిరాక్స్ కావాలి అని అన్నాడు. ఉదయం పూట మీ ఇంటకి వెళ్తే మీరు ఎవరు లేరు. మళ్ళీ ఇప్పుడు ఇక్కడ కనబడ్డారు అని అన్నాడు. అతని మాటలు నమ్మి



అతని భార్యని అక్కడి కూర్చోపెట్టి ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావడానికి వెళ్ళినాడు. తన భర్త వెళ్లినాక అల్లెపు కృష్ణ బ్యాంకు ముందు తీసుకుని వెళ్ళి అక్కడ కూర్చొబెట్టి, అమ్మ నీ ఫోటో తీయాలి కావున నీ ఒంటి మీద బంగారం ఉండకూడదు అని మాయమాటలు చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడు గొలుసు తీసుకుని, పారిపోయాడు బంగారం విలువ అందాద 80,000/- రూ ఉంటుంది. బయటికి వెళ్ళేటప్పుడు ఒంటరి మహిళలు , వృద్ధులు ఇలా పెన్షన్ ఇస్తా అంటే నమ్మకూడదని అలాగే తెలియని వారితో తమ వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని అలాగే అనుమానితులు పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వృద్ధాప్య తల్లిదండ్రుల పిల్లలు తల్లిదండ్రుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని శ్రీనివాస్ జీ సూచించారు నిందితుడైన అల్లెపుకృష్ణ ను సీఐ వరగంటి రవి బృందం 36 గంటలలో పట్టుకోవడం జరిగింది .ఇతనిపై జమ్మికుంటలో 3 కేసులు,హుజురాబాద్ లో 3కేసులు, కరీంనగర్లో 10 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు ఉన్నాయి ఇతను గతంలో రెండుసార్లు పీడీ యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినాడని ఏసీపీ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి...

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా... - వీర్నపల్లి మండలంలో స్వశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ...

## - పీ హెచ్ సీ, కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ...

**సూర్య వీర్నపల్లి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అలాట్మెంట్ పత్రాలను పొందిన వారు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.వీర్నపల్లి మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు. ముందుగా వీర్నపల్లిలో రూ. 40 లక్షల నిధులతో స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన అనంతరం కలెక్టర్ లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయి పనులు మొదల ు పెట్టిన వారి నిర్మాణాలను పరిశీలిం చారు. అలాట్మెంట్ ఆర్డర్ పొందిన వారందరూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకో వాలని ప్రభుత్వం 4 విడుతల్లో అందించే రూ ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలను చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు మొత్తం 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా,



ఇప్పటిదాకా 20 గ్రౌండింగ్ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.భోజనాలు ఎలా ఉన్నాయి?ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలో సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు అనం తరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా? నాణ్యత ఎలా ఉంది తదితరు అంశాలపై ఆరా తీశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలను తనిఖీ చేస్తున్న గా తేనెటీగలు వెంబడించాయి వెంటనే గదిలోకి వెళ్ళు డోర్లు క్లోజ్ చేసి ఐదు నిమిషాల తర్వాత బయటకు వచ్చారు. కొంతమందికి తేనెటీగలు కుట్టాయి. అనంతరం పీహెచ్సీలో తనిఖీ మండల కేంద్రంలోని పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలి ంచారు. అనంతరం వ్యాక్సిన్ ల గడువు తేదిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని, సర్కార్ దవాఖానాల్లోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. కార్యక్ర మంలో హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల యువజ న శాఖ అధికారి రాందాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కే కే మహే ందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్య క్షుడు పని శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్,ెస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, తహసిల్దార్ మక్తర్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంతయ్య , కుమార్, రాజు, భూక్య గజన్లాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుమ్మటి నరసయ్య, షేక్ గౌస్, ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్, గ్రామస్తులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ క్రీడాకారుడు తాటి విశృత్ ని అభినందించిన మాజి మంత్రి ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**



ఈ నెల 16, 17 వ తేదీలో హైదరాబాద్ హకీంపేట ఎయిర్ఫోర్స్ అకాడమీ కేంద్రీయ విద్యాలయంలో జరిగిన 54వ రీజనల్ స్కేటింగ్ పోటీలలో కరీంనగర్ కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న తాటి విశృత్ వివిధ మూడు అంశాలలో గల స్కేటింగ్ పోటీలలో పాల్గొని 1 బంగారు, 2 రజత పతకాలు సాధించి అక్టోబర్ నెలలో చెన్నై లో జరగబోయే 54వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అభినందించి శాల్వతో సత్కారం చేశారు. విశృత్ గెలుపొందిన సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ ద్వారా ఆశీస్సులు అందించారు. ఇట్టి కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పంకజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వామన రావు, %రాజు% వివేక్ రునాల్ , స్కేటింగ్ కోచ్ గట్టు అనిల్ కుమార్ గౌడ్, హరి పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**సూర్య, చొప్పదండి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. చొప్పదండి ఆధ్వర్య ంలో చొప్పదండి, భూపాలపట్నం, రుక్మాపూర్, కొలిమికుంట గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వడ్లను శుద్ధి చేసి, ప్రభుత్వ గుర్తింపు పొందిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోకూడదని సూచించారు. తప్ప, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ మద్దతు ధరను పొందడానికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు.అలాగే సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ రైతు పక్ష పాత ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఇన్చార్జ్ లక్ష్మణ చారి, అసిస్టెంట్ రిజిస్టర్ జమున, సివిల్ సప్లై డీటీ ఉష మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల గంగయ్య,గుర్రం రాజేందర్ రెడ్డిసంఘ సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి,ఏఎంసి సెక్రటరీ ఎల్.రాజేశ్వరి, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య వెల్గటూర్**



రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన భవనం,గోదాం ను రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వం రైతులను పట్టించు కోలేదన్నారు. వరి ధాన్యం కొనుగోలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లో జరుగుతుందన్నారు. 2 లక్షలు రుణమాఫీ కానీ రైతులు ఆదర్య పడ్డదాని అర్హత ఉన్న రైతులకు సకాలంలో రుణ మాఫీ చేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక -జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,ప్యాక్స్ చైర్మన్ గోలీ రత్నాకర్, రాంరెడ్డి, పూదరి రమేష్, మెరుగు మురళి గౌడ్, శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని సంక్షేమా ధికారితో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో సంక్షేమ కార్యక్రమాలపై శుక్రవారం జి.యం. కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతులు, క్రమశిక్షణాచర్యలు లాంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు అందించారు. తదుపరి జి.యం. మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన వెంటనే తగినచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో జాప్యం కాకుండా చూడాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులకు అమలు చేస్తున్న వైద్యసేవల పథకానికి సంబంధించి విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పించి దరఖాస్తులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల సంక్షేమాధికారులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. గ్రాట్యుటీ, సి.ఎం.పి.ఎఫ్. నామినేషన్ పత్రాలు ఉండేలా చూసుకోవా లన్నారు. ఉద్యోగుల సర్వీసు విషయాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సమావేశంలో ఎస్వోటు జియం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్.వి.ఫాటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, యం.డి.మతీన్ హుస్సేన్, పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, సురేష్, కార్యాలయ సిబ్బంది రాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికై ఎమ్మెల్యేకు వినతి

**సూర్య బోయినపల్లి.**



మండలంలోని విలాసాగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వివిధ సమస్యల పరిష్కారానికై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం శుక్రవారం మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ ,హై స్కూల్ హెచ్ఎం బోలగం శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మల్లేశం ,పిడి ప్రభాకర్ విలా సాగర్ లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన సందర్భంగా అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమీపంలో చెరువు ఉండడంతో విద్యా ర్థులు బయటికి వెళ్లినప్పుడు భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుందని త్వరితగతిన నిధులు ప్రహరీ గోడకు మంజూరు చేయాలని, హై స్కూల్లో వాటర్ పైపులు ఎప్పుడు పగిలిపోతున్నాయని, మరుగుదొడ్ల మరమ్మతుల నిధులు వెచ్చించాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి త్వరితగతిన నిధుల మంజూరు కొరకై కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సులు

**-సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు. రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు.వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు.స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడం,వృద్ధుల వసతి గృహాలు, అనాధ శరణాలయాల్లో నెట్టి వేయడం, ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా,డివిజన్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు.ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కౌన్సిలింగ్ ప్రతినిధులు పి.సి.హన్మంత్ రెడ్డి,దిండిగాల విఠల్ ఎం.డి.యాకూబ్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమా చారి , మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ మాదిరిగా భూదార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆధార్ కార్డుతో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే రైతులకు సంబంధించిన భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య కేటాయించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే కేంద్రప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టనుంది. భూదార్ తో కలిగే ప్రయోజనాలను ప్రజల సమాచారం కోసం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. భూ కమతాలకు విశిష్ట సంఖ్య కేటాయించడం అంటే భూమికి ప్రత్యేక గుర్తింపు నివ్వడం .ఇది భూ యజమాని స్థానం, విస్తీర్ణం, మొదలైన వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడుతుంది. భూమి ఉపయోగాన్ని నిర్ధారించవచ్చు. ఆక్రమణలను,అక్రమ కట్టడాలను నివారించడానికి సహాయపడుతుంది. విశిష్ట గుర్తింపు సంఖ్యల వల్ల భూములను బ్యాంకింగ్, భీమా వ్యవస్థలతో అనుసంధానం చేయవచ్చు. భూ యజమాని హక్కులను తేలికగా గుర్తించవచ్చు.దీని వల్ల భూ వివాదాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం వుంటుంది. భూ వివరాలను డిజిటల్ రూపంలో నిల్వ చేయడం సులభతరం అవుతుందని హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## బడుగు బలహీన వర్గాల వారికి సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**- జై బాపు జై భీమ్ పాదయాత్రలో జువాడి**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం సంగేమ్, నాగులపేట గ్రామాలలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమం లో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథి గా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు, అసెంబ్లీ ఈ ప్రోగ్రాము కోర్డినేటర్ కత్తి వెంకట స్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, అహింస మార్గాన్ని గ్రామ గ్రామ న ప్రతి ఒకరు ఆచరించాల్సిన అవసరం వున్నది అని అన్నారు.పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా ని మంత్రి వర్గం నుండి తొలగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగని మార్చివేయాలని చూస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన భాధ్యత ప్రతి ఒక పౌరుడిపైన వున్నది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు వర్గాలకు సామజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోని సాధ్యం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ సేవధాల్ అద్వర్యం లొ జెండా కార్యక్రమం ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో ,కోరుట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షులు నాయిని సురేష్, సేవదల్ రాష్ట్రా కోశాధికారి శ్రీగద్దె నరహరి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మంతెన నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొల్లి నరసయ్య, పోతుగంటూ వెంకగౌడ్, పరుస తుకారాం,సింగిరెడ్డి నవీన్ రెడ్డి ముంజ రాజా గౌడ్, జక్కుల రాజం, రామచంద్ర రావు, ఎండి, జనీల్, సింగిరెడ్డి శేఖర్ రెడ్డి, తీగల మహేష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు

## 167 మంది దరఖాస్తు...తీసుకున్న క్వార్టర్ లు 10 మంది

**- క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తము 167 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 31 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 11 మంది ఉద్యోగులు హాజరై,10మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటు జియం బి.వి.సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ సభను విజయవంతం చేయండి.

**- బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి.**

**సూర్య పాలకుర్తి.**



వరంగల్ బి ఆర్ ఎస్ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని టిఆర్ఎస్ నాయకుడు అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి అన్నారు. ఆయన శుక్రవారం తన సతీమణి మాజీ కార్పొరేటర్ అయిన కౌశిక లతతో కలిసి మండలంలోని ఈసాల తక్కలపల్లి ఉపాధి హామీ కూలీలను కలిశారు. వారు పని చేస్తున్న స్థలాలకు వెళ్లి ఈనెల 27న జరగనున్న టిఆర్ఎస్ రజితోత్సవ సభ కు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు మోసం చేస్తుందని ఆరోపించారు. నమ్మి ఓటేసినందుకు అన్యాయం చేస్తున్నారని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో వరంగల్లో జరగనున్న సభను విజయవంతం చేసి మరోసారి తెలంగాణ ప్రజల ఐక్యతను చాటాలనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ముల్కల కొమురయ్య బండి శీను అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ కాంటాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, రాజయ్య తోపాటు ఇతర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బేగంపేటలో శ్రీపాద స్మారక బస్ స్టాండుకు ఘనంగా భూమి పూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేటలోని ప్రధాన చౌరస్తాలో మాజీ శాసనసభాపతి దివంగత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు స్మారక బస్సు స్టేషన్ కు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కట్టడాలను కూల్చివేసి గ్రామ ప్రజలకు నిలువ నీడ లేకుండా చేశారనీ అయితే పడగొడితే నిలబెడతామని కూల్చేస్తే పునర్నిర్మిస్తామన్నారు.ఇప్పటికే గ్రామంలో వాడవాడలా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొన్ని రోజుల క్రితం బస్టాండ్ స్థలంలోనే మంత్రి శ్రీధర్ బాబు నూతన బోరు వేయించారని దాసరి శివ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్, రామగిరి మండల నాయకులు బర్ల శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, కాటం సత్యం, అవినాష్ గౌడ్అనవేన రాయమల్లు, మాతంగి కుమార్, బొంతల రవి, జట్టవేన రంజిత్ శ్రీమంతుల లచ్చులు దుర్గి కొమురయ్య బాణాల వీరాచారి గోవిందుల రాజీరు ఎస్ కె కాజా పాషా గూడెల్లి సురేష్ ఏట రమేష్ ఇల్లందుల సంజీవ్ ఊదరి రవీందర్ సుద్దాల సంపత్ సిరిపురం శ్రీనివాస్ ఊదరి రమేష్ బొంతల రమేష్ చొప్పరి సంజీవ్ తాళ్లపల్లి రాజు గౌడ్ ఊదరి రమేష్ కెక్కర్ల సతీష్ ఊదరి కిషన్ గుర్రాల రాయమల్లు కుంట శంకర్ రేగళ్ల రాజేశం అంకతి కుమార్ గుండా శ్రీనివాస్ ఇల్లందుల బాపు పేరం రాజేశం సుద్దాల రాజేష్ గుడిసెల సందీప్ ఊదరి రవి గుండా కుమార్ ఇల్లందుల సతీష్ రావికంటి రాజన్న కైలాస కేదారి కోరకొప్పుల కాశినాదం కందుకూరి నవీన్ రామగిరి రామకృష్ణ సింగరవేణ మల్లయ్య తాళ్లపల్లి అంజయ్య గోగుల శంకర్ మహేష్ మహిళా నేతలు కెక్కేర్ల స్వరూప గుర్రాల శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గులాబి జెండాను గుండెలకు హత్తుకుందాం...

## -ఊరు వాడా కదులుదాం.. వరంగల్లుకు పోదాం...

## -మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:** తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ప్రజలు గులాబీ జెండాను గుండెకు హత్తుకొని చలో వరంగల్ కు వేలాదిగా తరలి వచ్చి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం ఏర్పాటు చేసిన లక్ష్మీనగర్ పట్టణ కమిటీ సమావేశం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ త్యాగాల పునాదుల మీద పుట్టిన జెండా.. ప్రత్యేక రాష్ట్ర సాధన గమ్యాన్ని ముద్దాడిన జెండా.. ప్రగతి ఫలాలు అందించిన జెండా.. గులాబీ జెండాకు జరుగుతున్న 25 ఏండ్ల పండుగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. పోయింది అధికారం మాత్రమేనని, తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండా పదిలంగానే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెప్పిన అబద్దాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం అవుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజలను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణ అని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీ నగర్ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, చల్లా రవీందర్ రెడ్డి , ఆడప శ్రీనివాస్, శ్రీరామోజీ మహేష్ ,నారాయణదాసు మారుతి, రాచకొండ శ్రీనివాస్, గాలి లింగన్న, కాగితం శ్రీనివాస్, గుర్రం పద్మ, మంజుల భాను, ఐల్ల నాగరాజు, బొడ్డు స్వామి, నాగరాజు, సంజీవ్, సురేష్ కాగితం, గూటం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటనరీ కాల ని లోని హిల్-పోర్ట్ హై స్కూల్ ఆవరణ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ %ూఖ+ ఉ% 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యు యేషన్ డే ( స్నాతకోత్సవ వేడుకలు ) నిర్వహించారు. ఈ కార్యక్రమము లో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. లీడ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఛాంపియన్ షిప్ కార్యక్రమంలో పాఠశాల నుండి 550 మంది పాల్గొనగా అందులో 527 మంది రెండో రౌండ్ కి ఎంపిక అయ్యారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు సౌత్ ఇండియా జోనల్ స్థాయిలో 2వ, 4వ, 5వ ర్యాంకులు ప్రజ్ఞ, శాన్వి, రిషి నందన లు ఎంపిక కావడం విశేషం. ఇట్టి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియు తంగా నిరసన

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శుక్రవారం జుమా ప్రత్యేక నమాజు అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం అన్ని ప్రార్థన ఏమందిరాల వద్ద నల్ల రిబ్బన్లు ధరించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మత పెద్దలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదం తెలుపడం దుర్మార్గమని విమర్శించారు. వక్ఫ్ కు ఇచ్చిన భూములు మసీదులకు, దర్గాలకు,అషుర్ ఖానాలకూ, స్మశానాల నిర్మాణ కోసం, మతపరమైన, ధర్మిక కార్యక్రమాల కోసం తమ పూర్వీకులు భూములను దానం చేశారన్నారు. తమ పూర్వీకులు దానం చేసిన భూములపై ఎవరికి హక్కు ఉండదని అది దేవుని పేరుతో ఉన్న ఆస్తి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల కమిటీ సభ్యులు,మౌలానాలు, మౌజన్లు, ఇమామ్స్,మత గురువులు,మత పెద్దలు, ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు...

**సూర్య బోయినపల్లి.**

మండల కేంద్రంలోని రైతు వేదిక లో భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. భూ భారతి తో రైతులకు మేలు జరగనుందని అన్నారు. భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే రికార్డు తో పాటు గ్రామాల వారిగా ఆ గ్రామంలో ఉన్న భూమి యజమానులు వారు కలిగి ఉన్న భూమి వివరాలను ఈ రికార్డులో పొందుపరుస్తారన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి ... అక్కడ రికార్డుల తప్పుల సవరణకు అవకాశం సెక్షన్ ఫోర్ అండ్ రూల్ ఫోర్ వర్తిస్తుందన్నారు. హక్కుల రికార్డుల తప్పుల సవరణకు భూమి హక్కులు ఉండే రికార్డుల్లో పేరు లేనివారు హక్కుల రికార్డుల్లో నమోదు చేసుకోవడానికి కొత్తగా చట్టం వచ్చిన ఒక సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా జిల్లా కలెక్టర్లు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ధరణి చట్టంలో హక్కుల రికార్డు సవరణల కోసం నియమం లేదు తప్పుల సవరణకు కోర్టు లను ఆశ్రయించాల్సిందే అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లు సైతం ఇబ్బంది పడాల్సి వచ్చిందని గుర్తు చేశారు,ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్ డి ఒ శంతబాయి, వేములవాడ ఆర్ డి ఒ రాజేశ్వర్, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,మండల ఎంపీడీవో జయశీల, వ్యవసాయ అధికారిని ప్రణీత,బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్,మాజీ డిసి ఏం ఏస్ సురేందర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ భూపేష్,ఏ ఏం సి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పులి లక్ష్మీపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, నాయకులు కనుక్క్య,సంబ లక్ష్మీరాజం,మాజీ ఎంపిటిసిలు ఉయ్యాల శ్రీనివాస్, ఉపేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు రైతులు ఉన్నారు.

## విశ్వానికి ప్రేమతత్వం బోధించిన దయామయుడు...ఏసుక్రీస్తు

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి : కట్ట లచ్చయ్య

**సూర్య బోయినిపల్లి**



మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కట్ట లచ్చయ్య శుక్రవారం జిల్లా ప్రజలందరికీ "గుడ్ ఫ్రైడే" శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమతత్వం బోధించిన దయామయుడు,సిలువపై ఏసుక్రీస్తు త్యాగం మహోన్నతమైందని, కరుణామయుడి జీవితం మానవాళికి అందించిన గొప్ప సందేశమని, ప్రభు యేసు త్యాగాన్ని స్మరిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆధ్యాత్మిక శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కట్ట లచ్చయ్య గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం ముందు గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ప్లీనరి పోస్టర్ ఆవిష్కరణ చెయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తేదీ 21-04-2025 సోమవారం రోజు సికింద్రాబాద్ సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం లోని తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కధార కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, తొగరి స్వామి, కొవ్వూరి బానేష్, ముద్రాల తిరుపతి, ఆరెంల ప్రకాశ్, విష్ణు భక్తుల సారయ్య, సిద్దం మోహన్న, దితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తింపు

### - రంబుల్ స్ట్రిప్స్, రేడియమ్ స్టిక్కర్లు ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలోని తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను శుక్రవారం హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి గుర్తించడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలపై సమీక్ష నిర్వహించిన ఏసిపి శ్రీనివాస్ జి మరుసటి రోజే హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో రోడ్లను పరిశీలించి ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయో గుర్తించి అక్కడ రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రమాదాలు సంభవించే ప్రమాద ప్రాంతాలుగా గుర్తించిన చోట్ల వద్ద మోటారు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,డ్రైవర్లు , సాధారణ ప్రజలకు ప్రమాద సూచనలుఇవ్వాలన్న ఉద్దేశంతో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మా రహదారి భద్రతా బృందం నిరంతరంగా ఈ ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, తీసుకున్న చర్యల ప్రభావాన్ని గమనిస్తూ ఉంటుంది. అవసరమైతే మరిన్ని మెరుగుదలల దిశగా చర్యలు తీసుకోడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ జీ. తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలిగోటలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ పాదయాత్ర

**సూర్య - కథలాపూర్**

ఎ ఐ సి సి, పిసిసిల పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలిగోట గ్రామంలో పాదయా త్రను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశం మేరకు గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని వీధులలో పాదయాత్ర చేస్తూ రాజ్యాంగం యొక్క విలువల్ని వివరించారు. రాజ్యాంగం మనకు కల్పించినటువంటి హక్కుల్ని తెలుపుతూ ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ కల్లెడ గంగాధర్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష-హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి గోపీడి ధనుంజయ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ , గ్రామశాఖ అధ్యక్షుడు రాజేశ్ నాయక్ , మార్గం రాజేశం, ముద్దరకొల అనిల్, జవ్వాజి రవి, వర్దినేని లింగరావు, కలికోట సతీష్ , మొయినోద్దీన్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## గంబీర్ పూర్ లో సంప్రదాయ పద్ధతిలో మామిడి చెట్లకు పెళ్లి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని గంబీర్ పూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంప్రదాయ పద్ధతిలో మామిడి చెట్లకు అంగరంగ వైభవంగా పెళ్లి చేశారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ వధువు - వరుడి గా మామిడి చెట్లను తయారు చేసి ప్రతి సంవత్సరం కు ఒకసారి పెళ్లి ఆచార పద్ధతిలో పంట చేతికొచ్చే సమయంలో ఈ పద్ధతిని కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కులస్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో గండి రెడ్డి, కొండగట్టు, దాసరి గంగాధర్, గండి తిరుపతి, హ్యాండ్ ముదిరాజ్ సంఘం సభ్యులు, పూజారి మాధవ చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కదనోత్సహంతో వరంగల్ సభను విజయవంతం చేద్దాం

## - జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

సూర్య,రాయికల్

పార్టీ కార్యకర్తల కదనోత్సహంతో వరంగల్ సభను విజయవంతం చేద్దాం అని,కార్యకర్తలు కలిసి కట్టుగా తరలి రావాలని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.రాయికల్ పట్టణంలో రాయికల్ పట్టణ,మండల ముఖ్య నాయకులతో సమావేశమై బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుట్టి 24 ఏళ్లు పూర్తిచేసుకుని,25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఏప్రిల్ 27న నిర్వహించే పార్టీ రజతోత్సవ సభకు నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.రానున్న




రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరు సిద్ధంగా ఉండాలని ఆమె అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని,త్వరలోనే వారికి ప్రజలు గుణపాఠం చెప్తారు అని అన్నారు.ఏప్రిల్ 27న గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగురవేసి,సన్నాహక సమావేశానికి బయలుదేం

—లనిఆమె అన్నారు.పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చి మన జగిత్యాల నియోజకవర్గ సత్తా చాటాలని అన్నారు.అనంతరం పలు వార్డుల్లో ర్యాలీగా బయలుదేరి చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్,మండల అధ్యక్షుడు మల్లేష్,కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాణి సాయి కుమార్,ఉదయ శ్రీ,మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు,మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,నాయకులు సత్య నారాయణ, రాజేష్ గౌడ్, సాయి కుమార్,మాజీ సర్పంచ్లు ,ఎంపిటిసిలు, రాయికల్ పట్టణ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

సూర్య బోయినిపల్లి.



మండలం విలాసాగర్ గ్రామంలో పేదల పెన్నిధి, బడుగుల కోసం జీవితాంతం కృషిచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఆయన సేవలు ప్రపంచం నలుమూలల గుర్తించ బడ్డాయని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్,మాజీ డీ సీఎంఎస్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఏనుగుల కనకయ్య,మాజీ సర్పంచ్ జోగు రవి,అంజన్ రావ్,మార్కెట్ చైర్మెన్ ఎల్లేష్,వీసీ వినోద్ రెడ్డి,మండల అధ్యక్షుడు రమణా రెడ్డి,ఏనుగుల ప్రశాంత్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకపాక విక్రమ్ బాబు,ఉపాధ్యక్షులు జోగు శంకర్,గౌరవ అధ్యక్షులు జోగు రవి, సుంకపాక ప్రవీణ్, రామస్వామి,అంజయ్య,సన్నపాక అనిల్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ కల్లెపెల్లి సతీష్,కొంకటి మధు, సుంకపాక సురేష్,గజ్జెల రాజు,దమ్మ వెంకటరమణ,దమ్మ మల్లికార్జున్, దావ కనకయ్య,దొబ్బల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో అక్రమాలు, అవకతవకలు

## - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

సూర్య, కరీంనగర్



మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్సులో అక్రమాలు, అవకత వకలు... చట్ట విరుద్ధమైన పనులు జరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టింపు చేయడం లేదని కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండి పడ్డారు. కరీంనగర్ నగరంలో శుక్రవారం రోజు నూతనంగా నిర్మాణం చేస్తున్న మానేరు రివర్ ఫ్రంట్ తో పాటు తీగల వంతెనను బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. ప్రస్తుతం నత్తనడకన నాణ్యత లోపంతో సాగుతున్న మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను, కేబుల్ బ్రిడ్జ్ ని తనిఖీ చేసి పరిశీలించారు. గత ప్రభుత్వం లో 546 కోట్ల తో మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి... ఇప్పటి వరకు ఇప్పటి వరకు 226 కోట్ల రూపాయల పనులు చేసి... బిల్లులు తీసుకున్నా పనుల పరిస్థితిని స్వయంగా పరిశీలన చేశారు. నాణ్యత లోపాలతో నత్తనడకన సాగుతున్న పనుల తీరు పై మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అసం తృప్తిని వ్యక్తం చేస్తూ.... మానేరు రివర్ ఫ్రంట్ లో జరుగుతున్న అక్రవ ాలు, అవకతవకలు, ఏజెన్సీ కాంట్రాక్టర్ కు చెల్లించిన బిల్లుల పై పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యుల పై కఠిన చర్యలు తీసోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ఫిర్యాదు చేస్తూ... డిమాండ్ చేశారు.



# మేర సంఘం అధ్యక్షులుగా మామిడిశెట్టి శ్రీనివాస్

సూర్య ధర్మారం

పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండలంలోని మేర (టైలర్/దర్జీ) కుల సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ధర్మారం మండలం మేర సంఘం సభ్యులు నూతన అధ్యక్షుడిగా మూడవసారి మామిడి శెట్టి శ్రీనివాస్ ను, పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని మేరకులస్తులందరూ కలిసి నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్తి బాధ్యతలు అప్పగించడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ, సహకారాలతో మేరు భవన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. నా మీద ఎంతో నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ క్రింది విధంగా పూర్తి కార్యవర్గాన్ని నిర్మించారు.ప్రధాన కార్యదర్శిగా ఓదెల నరేష్ .కోశాధికారిగా కందుల సతీష్,ఉపాధ్యక్షులు గా మామిడి శెట్టి చిన్న కొండయ్య, కొత్తకొండ నాగేష్ , ప్రచార కార్యదర్శిగా కందుల మల్లేశం,సహాయ కార్యదర్శిగా కొట్టూరి శ్రీనివాస్,సహాయ ప్రచార కార్యదర్శిగా ఓదెల సంతోష్ ,సహాయ కోశాధికారిగా ఓదెల రమేష్, ముఖ్య సలహాదారులుగా ఓదెల శ్రీనివాస్, మామిడి శెట్టి పెద్ద కొండయ్య,కార్యవర్గ సభ్యులుగా మామిడి శెట్టి తిరుపతి, రాపర్తి గంగాధర్, మామిడిశెట్టి రాకేష్, గట్ల అజయ్, గట్ల మధుకర్ నియమితులయ్యారు.

# బండి సంజయ్ నిధులతో ఇల్లంతకుంట ఎల్లమ్మ గుడిలో విద్యుత్ సౌకర్యం.

సూర్య, ఇల్లంతకుంట



కేంద్ర హోం సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ రూ. 3 లక్షల 80 వేలు మంజూరు చేయగా మండల కేంద్రమైన ఇల్లంతకుంట ఎల్లమ్మ తల్లి ఆలయంలో విద్యుత్తు పనులు చేపట్టి పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇల్లంతకుంట అర్బన్ ఫీడర్ నుండి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి 24 గంటల విద్యుత్ కోసం గాను 25 కెవి సింగిల్ ఫేజ్ డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సెస్ ఏఈ నగేష్ కుమార్, లైన్ మెన్ అక్కెం ఎల్లయ్య, ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,కొయ్యడ భాస్కర్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ కోశాధికారి ముంజ భాస్కర్ సభ్యులు బండారి రాజు, అంతటి శ్రీనివాస్, ముంజ భూపతి, పంజాల సతీష్, శ్రీకాంత్, బండారి సత్తయ్య, అంతటి బాలయ్య,రాజయ్య,కొయ్యడ లింగయ్య,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అబాకాస్ స్టేట్ లెవల్ సెలక్షన్ కు ఎంపికయిన విద్యార్థులు

సూర్య, గంగాధర



అబాకాస్ స్టేట్ లెవల్ సెలక్షన్ కు ఎంపిక యినట్లు స్థానిక గంగాధర వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మా రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారిలోలెవల్ 1 :జి. అప్పిత,ఇ శ్రీవేద,ఎం మ్ లాస్య,ఎ మనస్వినిే,కె నిహారికలెవల్ 2: ఓ ధరణేశ్వర్ఈకార్యక్రమంలో,డైరెక్టర్ జి అనంతరెడ్డి ,ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు,ఉష ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ాధిత కుటుంబాలను పరామర్శ

సూర్య, కోనరావుపేట

కోనరావుపేట మండలంలోని కొండాపూర్, వెంకట్రావు పేట, సుద్దాలలో ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, సిర్రం ప్రశాంత్, ఎల్లంకి ప్రసాద్ కుటుంబ సభ్యులను,సుద్దాల లో రోడ్ ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నీరటి రవి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మామిడిపల్లి కి చెందిన దావేరా రవి కరెంటు షాక్ కు గురికాగా,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకొని బాధితులను పరామర్శించారు. అయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్,మాజీ సర్పంచులు మంతెన సంతోష్, వంశీ, మల్లేష్, గోపు పర్శరాములు, గంగాధర్, పాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, నాయకులు ప్రవీణ్ సుమన్, శ్రీనివాస్, గెంటె శ్రీనివాస్, శివతేజ రావు, తదితరులు ఉన్నారు.



# వారసంత వద్ద వడ్ల కుప్పలు

## - రోడ్డు ఎక్కుతున్న వాహనాలు.

## - తాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలి.

సూర్య, చిగురుమామిడి.



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని గొర్రెల,మేకల వారసంతలో త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని టెండర్ కు ముందు హామీ ఇ చ్చిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం లేదని వరసంత కాంట్రాక్టర్ తోపాటు క్రయ,విక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శు క్రవారం సుందరగిరిలో వారసంత వద్ద కాంట్రాక్టర్ పోరండ్ల రమేష్,బండి శ్రీనివాసులు మాట్లాడుతూ వారసంతా స్థలంలో రైతులు వరి ధాన్యం కుప్పలు పోయడంతో క్రయ,విక్రయిదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని,దీంతో వాహనదారులు రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై వాహనాలు నిలిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులవుతారని,వారసంత స్థలంలో పోసిన వడ్ల కుప్పలను తొలగించాలని అధికారులను వారు కోరారు.పశువులకు త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు.

# సెల్ఫీ వీడియో తీసుకుంటు పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య, చికిత్స పొందుతూ మృతి

## - ఆర్థిక పరిస్థితులు,తండ్రి మందలించటంతో మనస్తాపం

## - గ్రామంలో విషాదచాయలు

సూర్య, కోరుట్ల ప్రతినిధి



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన అరెల్లి అజయ్ (24) తన తల్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడ తుండగా, మరో వైపు తండ్రి మందలించటంతో మనస్థాపానికి గురైన యువకుడు గురువారం మధ్యాన్నం ఫోన్లో వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించగా శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్

సుడా నిధులతో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ముందుగా చింతకుంటలోని వినాయ కనగర్ ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రోడ్డుకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 23 వ డివిజన్ లో మహిళా కమ్యూనిటీ భవనం మరియు మురికి కాలువ నిర్మాణం జిమ్ అన్నీ కలిపి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేశారు.9 వ డివిజన్ లో 10



లక్షలతో పద్మశాలి సామాజిక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకులు ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో మడుపు మోహన్,శ్రవణ్ నాయక్,పిట్టల రవీందర్,మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, గంగుల దిలీప్,లింగ మూర్తి,కంకణాల అనిల్ కుమార్,గంగుల దిలీప్, పోరండ్ల రమేష్,వంగల శ్రీనివాస్, మాసం రమేష్,రంగా నాయక్, స్వప్న, నిర్మల, సుజాత,ఆర్పిలు విజయ లక్ష్మి,సిగిరి లక్ష్మి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# వీర్నపల్లిలో గుడ్ ఫ్రైడే

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండల కేంద్రంలో అడవి పదిర , రంగం పేట గ్రామాల్లో గ్లోరియస్ గాస్పల్ చర్చ్, కంచర్ల, వన్ పల్లి, గర్జన పల్లి మద్దిమల్ల గ్రామా ల్లోనీ ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ రోజు క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ యం ఏసు దాసు, నతనియేలు, సం సాన్, పౌల్ మాట్లాడుతూ.. మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి,త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు . ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చు కోవలన్నారు . తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించా రు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరిం చుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమం పాస్టర్ లు నతనియేలు, పౌలు, అబ్రహం, ప్రభుదాస్, సం సోను, ఇస్సాకు, క్రైస్తవులు,తదితరులు పాల్గొన్నారు.

## కలిగోటలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ పాదయాత్ర

సూర్య - కథలాపూర్




ఎ ఐ సి సి, పిసిసిల పిలుపు మేర కు జై బాపు,జై భీమ్,జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా మండల ంలోని కలిగోట గ్రామంలో పాద యాత్రను కాంగ్రెస్ నాయకులు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశం మేరకు గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని వీధులలో పాదయాత్ర చేస్తూ రాజ్యాంగం యొక్క విలువల్ని వివరించారు. రాజ్యాం గం మనకు కల్పించినటువంటి హక్కుల్ని తెలుపుతూ ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ కల్లెడ గంగాధర్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష-హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి గోపీడి ధనుంజయ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ , గ్రామశాఖ అధ్యక్షుడు రాజేశ్ నాయక్ , మార్కం రాజేశం, ముద్దరకోల అనిల్, జవ్వాజి రవి, వర్దినేని లింగరావు, కలికోట సతీష్ , మొయినోద్దీన్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## గంగాధర క్రికెట్ టీం కు షూస్ స్పాన్సర్ చేసిన న్యాలకొండ ప్రవీర్ రావు

### - ఎస్ ఐ వంశీ కృష్ణ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేత

సూర్య గంగాధర



గంగాధర మండలం కేంద్రంలో గంగాధర గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులకు శనివారం షూస్ స్పాన్సర్ చేయగా ఎస్సై వంశీకృష్ణ చేతుల మీదుగా. 16 మంది యువకులకు అందిం చారు.యువత కు ఎప్పుడు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎస్ ఐ మాట్లాడుతూ యువత ఎప్పుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుకు, క్రీడల వైపు ప్రయాణం చేయాలన్నారు. క్రీడాలతో యువత మానసికంగా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు జీవితం లో వ్యాయామం ఒక భాగంగా అలవాటు చేసుకోవాలన్నారు. చెడు వ్యసనాల కు దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్ర మంలో యువనాయకుడు దాగూర్ ,మాజీ కొండగట్టు డైరెక్టర్ ఉప్పుల గంగన్న క్రీడాకారులు గంట విజయ్ ,కట్ల శ్రీనివాస్ ,గుజ్జెటి లవకుమార్ ,పులిచేర్ల శశి కిరణ్, ఉపేందర్,వివేక్, ప్రణయ్, నరేష్,రామకృష్ణ, మధుకర్, ప్రదీప్, సాయి చరణ్, అభిరా నందన్,ఉదబాన్ దాగూర్,ప్రమోద్, సంతోష్, వెంకటేష్, మధు,వేణు,శ్రీకాంత్ ,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

సూర్య వీణవంక



వీణవంక మండల కేంద్రంలోని సిఎస్ఐ, హెబ్రోన్ చర్చిలలో గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని క్రైస్తవ మతస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసు రత్నం మాట్లాడుతూ క్రైస్తవ మతం ప్రకారం ఈ రోజున యేసుని సిలువకు వేసిన రోజుగా జరుపుకుంటూ ఈరోజు ఉపవాసం తీసుకుని మౌనవ్రతం పాటిస్తూ గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటున్నామని అన్నారు. గుడ్ అంటే మంచి అని, క్రీస్తు త్యాగం వల్ల ప్రపంచానికి ఇచ్చిన శాంతిని రక్షణ అనే అర్థంలో ఈ శుక్రవారం పవిత్ర శుక్రవారంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అనంతరం చర్చిలో సహపంక్తి భోజనం చేసి ఉపవాస దీక్షను విరమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పాస్టర్ రేట్ కమిటీ మెంబర్ మాదాసు సునీల్, జోనాథన్, జయరాజ్, సమీళ్ల ప్రకాష్, వోరెం రవీందర్, కడబండ ప్రవీణ్, కొండ్ర ప్రమోద్, వోరెం సుమన్, సమీళ్ల ధనరాజ్, వోరెం చేతన్, వోరెం పూర్ణ చందర్, సమీళ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# టాటాఏస్ వాహనం ట్రాలీ ఆటో ఢీ

### - ముగ్గురికి తీవ్ర గాయాలు, అస్పత్రి కి తరలింపు

సూర్యకోనరావుపేట



కోనరావుపేట మండలం నిజామా బాద్ శివారులోని ఎల్లమ్మ దేవాల యం సమీపంలో ప్రధాన రహదారి పై రెండు వాహనాలు ఎదురెదు రుగా ఢీకొనడం తో ముగ్గురికి తీవ్రగాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన మాసం సుదర్శన్ మండలంలోని కొలనూర్ లోని అత్తగారింటి వద్ద కుటుంబం తో కలిసి ఉంటున్నాడు. శుక్రవారం భార్య శిల్ప, కూతురు లాస్య లతో కలిసి తన టాటా ఏస్ వాహనంలో బావుసాయిపేటకు వెలుతున్నాడు.మండల కేంద్రానికి చెందిన చెక్కపెల్లి శ్రీనివాస్ హెచ్ పి గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసేందుకు కోనరావుపేట నుండి ధర్మారం వైపు వస్తుండగా నిజామాబాద్ ఎల్లమ్మ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ఘటనలో శ్రీనివాస్ తో పాటు చిన్నారి లాస్య లకు కాలు విరిగాయి.శిల్ప కు తీవ్ర గాయాలు కాగా సుదర్శన్ కు స్వల్ప గాయాలయ్యాయి.గాయాలైన వారిని స్థానికులు అంబులెన్స్ లో సిరిసిల్ల జిల్లా ప్రధాన అస్పత్రి కి తరలించారు.

# చలివేంద్రం ఏర్పాటు

సూర్య కొత్తపల్లి



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామంలో తెలంగాణ గౌడ కల్లు గీత వృత్తి దారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్యాల రాజా గౌడ్ వారి సోదరుడు స్వర్గీయ మల్యాల సత్తయ్య గౌడ్ స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి అమిరిశెట్టి కనకయ్య, గ్రామ అధ్యక్షులు నాంపల్లి లక్ష్మయ్య, నాయకులు మడుపు మోహన్, బొమ్మ ఈశ్వర్, బోనాల మురళి,గుండ మల్లేశం, దుర్గం అంజయ్య గౌడ్,సుంకె రాజు, గణేష్ గౌడ్,ఆరె మల్లేశం,అముదగోని శ్రీనివాస్, ఒరుగంటి చంద్రయ్య,బండపెల్లి చందు, గుర్రూరి మురళి, ఉల్లెందుల అనిల్,పెంట శేఖర్,బుర్ర శంకర్,రంగణవేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై పోలీస్ పంజా

### - ముగ్గురుపై కేసు నమోదు

సూర్య గంభీరావుపేట



పేకాటరాయుళ్ల స్థావరాలపై గంభీరావుపేట పోలీసులు పంజా విసిరారు. పేకాట ఆడుతున్న ముగ్గురు నిందితులను రెడ్ హ్యాండె డ్ గా పట్టుకున్నారు. వివరాలు ఇలా... గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రానికి చెందిన లింగారెడ్డి గారి సంతోష్ ఇంట్లో అక్రమంగా పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం రావడంతో ఎస్సై ఎస్ ప్రేమానందం, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో కలిసి రైడ్ చేశారు. ఈ రైడ్ లో పేకాట ఆడుతున్న లింగారెడ్డి సంతోష్, గుడ్ల స్వామి, బోడన్న గారి సురేష్ లను పట్టుకొని వీరి దగ్గర నుండి రూ. 2700 ల నగదు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై ఎస్ ప్రేమానందం తెలిపారు.

## యువత వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ సేవాభావం అలవర్చుకోవాలి

### -ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

సూర్య,రాయికల్

యువత వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ,సేవాభావం అలవర్చుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో,జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,హెూమ్ ఎయిడ్ హెల్త్,టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ,యువకులతో ఎంఎల్ఏ ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ, యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పథంలో పయనించి, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు.శిక్షణ కేంద్రంలో నీటి సమ స్యను గురించి సిబ్బంది తెలపగా,ఎంఎల్ఏ వెంటనే బోరు వెల్ ను మంజూ రు చేశారు.ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,నాయకులు కోల శ్రీనివాస్,డాక్టర్ మహేందర్ బాబు,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, జీఎంఆర్ సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి,వనిత,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వెలమ కులస్తులకు ఆర్థిక సాయం

సూర్య జగిత్యాల ప్రతినిధి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద పద్మనాయక సభ్యునికి వెలమ కుల సంఘ సభ్యులు ఆర్థిక సాయం అంద జేశారు. ఇటీవల మృతి చెందిన గండ్ర వంశీధర్ రావు పిల్లల సహాయార్థం పద్మనాయక సంఘం ఆధ్వర్యంలో సేకరించిన డబ్బులు 4 లక్షల ఫిక్స్ డ్ బాండ్ రూపంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చే వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. వీటితోపాటు ఎమ్మెల్యే సంజయ్ 25000, డాక్టర్ వేణు బాబు 25000, ఒరుగంటి రమణారావు 10,000, అల్లిపూర్ పద్మనా యక సంఘం నుండి 34000 నాచుపల్లి పద్మనాయక సంఘం నుండి 31,000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పద్మనాయక సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి అండ గా సంఘం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయి ల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు సురిగినేని కమలాకర్ రావు, సంయు క్త కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మనేని ప్రశాంత రావు, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రావు, అజయ్ రావు,అనిల్ రావు, మెన్నేని సురేందర్ రావు, పునుగోటి సురేందర్ రావు,రాంప్రసాద్, మహిళ కార్యవర్గ సభ్యులు సరళ, హరిప్రియ సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు, ఒరుగంటి రమణారావు, కొలుగూరి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పండగకి. కోరుట్ల ఎమ్మెల్యే స్ఫూర్తితో

# ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలు పంపిణీ

సూర్య కోరుట్ల రూరల్

బీఆర్ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను గ్రామంలోని ఇంటింటికి తాజా మాజీ సర్పంచ్ అధ్యయ అంజయ్య గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని గ్రామ గ్రామాన బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ ఇచ్చిన పిలుపుమేరకు తన బాటలో గ్రామ గ్రామాన కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఆహ్వాన కరపత్రాల పంపిణీతో పత్రికలు అందజేస్తున్నామని, కోరుట్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్. వన తడుపుల. అంజయ్య తెలియజేశారు